
విభూతి విమర్శకు.



3



సాహితీ మేఖల
ప్రచురణములు

*

- ఇప్పుడు సిద్ధముగా నున్నవి -

ప్రణయవాహిని [కావ్యం]

మైనాదేవి
మొరాళకన్య } [కావ్యద్వయి]

వత్సలుడు : వనవాటి



అంబటిపూడి
వెంకటరత్నం



విక్రమ
సంక్రాంతి


సర్వస్వామ్యములు
గ్రంథకర్తవి

ఒక రూపాయి



మం. వెంకటేశ్వరరావు.   అం. వెంకటరత్నం.

ఈ కావ్యం రచింపబడి మూడు సంవత్సరాలు దాటింది. దీన్ని ఈరూపంలో ఈనాటికి ప్రచురించడానికి నేనడుకోకుండానే నాకు సర్వవిధాలా సహాయులైన మిత్రులు శ్రీ మంత్రి వెంకటేశ్వరరావు (దేశపాండ్యా, మక్తేదార్ పుల్లెంల) గారి రసజ్ఞతకు నా కృతజ్ఞత.



మం. వెంకటేశ్వరరావు.　　అం. వెంకటరత్నం.

ఈ కావ్యం రచించబడి మూడు సంవత్సరాలు దాటింది. దీన్ని ఈరూపంతో ఈనాటికి ప్రచు రించడానికి నేననుకోకుండానే నాకు సర్వ విధాలా సహాయులైన మిత్రులు శ్రీ మంత్రి వెంకటేశ్వరరావు (దేశపాండ్యా, మక్తేదార్ పుల్లెంల) గారి రసజ్ఞతకు నాకృతజ్ఞత.

ॐ



"Vex not thou the poet's mind
with thy shallow wit;
Vex not thou the poet's mind;
For thou canst not fathom it.
Clear and bright it should be ever,
Flowing like a crystal river;
Bright as light and clear as wind."

Tennyson.

"There are an hundred faults in this thing and an hundred things might be said to prove them beauties. But it is needless. A book may be amusing with numerous errors or it may be very dull without a single absurdity."

Goldsmith.

వత్సలుడు

"Chastity is a wealth that comes from abundance of love"

Rabindranath Tagore.

" కులశుభాంగీవయోధీగకుసుమమందు
మోహామఘువె గవేషించె మున్ను సుకవి
సాత్త్వికప్రేమకోశపేశలములయిన
వత్సలామృతరుచులను వలచె నేడు "

ఆచార్య రాయప్రోలు
సుబ్బారావు గారు.

ప్రథమ

" అమ గిడవే ప్రభాత ! పరి
హాసము లావల సేయవచ్చు సం
దడి కిది తావుకాదు సుమ
దామము జాగ్రిత లోని కేగగా
జడియగ నేల; సజ్జనుల
సంగతిఁ గూర్చి ప్రసంగ మెంత యో
నడపితి మింతదాక; స్మర
ణాబును వీడు విరామ మేడ నే ! " ౧

అనుచు సుశీల పయ్యెదఁగ
రాంగుళులన్ సవరించి ఫాలమం
దున నటియించు ముంగురుల
ద్రోయుచు బైకి, పదంబు లంటుచున్
దొనఁకెడి చీరకుచ్చెళుల
దోయిటఁ బట్టి కుటీరపాళిలో
వినతశుభాంగియై పదము
బెట్టె, ప్రభాతయు వెంట నంటిరాన్ ॥

ఇరువురు వీరె తప్ప, పరు
లెవ్వరు లే, రొక చక్కి మాత్రమే
కరము లిఖించెనో,-నది యొ
కం, డట గట్టున వేణునాళముల్
గరముల నూని మోవి నిడి
గానవిశారదవోలె మూర్ఛనల్
బరపుచునున్న సుందరి,-వి
లాసపు చిత్తరు వొండు తోఁచినన్;

పలికె ప్రభాత "జవ్వని! భ
వత్తనువల్లరి లోని రూపురే
ఖలె ప్రకటించు జిత్తరువు
గాయనమూర్తి వటంచు నేటికిన్
దెలిసెను గోప్యమా, చెలుల
తీరు లిటుండునె, పాడుకొమ్మ, నే
దూలఁగెద" నంచు బోదలఁచు
తొయ్యలిఁడాసి సుశీల పల్కెడున్. ౪

"కాని పోని తలంపుల కలఁత నొంది
త్రుంచివేతువె సఖ్యంపు తొడిమఁ జెలియ!
భావ మెఱుఁగక తప్పిన బాటలందు
బాధపడి క్రమంది రెందఱో ప్రాణసఖులు. ౫

కమ్మని గోస్తనీరసము
కన్న రుచుల్ పచరించు చిత్రమం
దుమ్మలికంపు భేదముల
నొల్కఁగ జేయక చూరగొందమే

జుమ్మను తేఁటిబోంట్లమయి
సుప్తి లభించెడుదాక, వేరు రా
గమ్ముల బాడ నేమిటికి,
కాంచవె చిత్తరువందు దృశ్యముల్.

ఎంతటి భాగ్యమో యమున,
ఎన్నిదినాలు యశోదపట్టి ని
శ్చింతగ వేణునాదమను
శీధువు జిల్కుచు మంతిరించెనో;
సుంతయు బీకువోక మృదు
సూక్తుల నేటికి నాలపించు నే
కాంతరవంబులో, మురళి
హాయిని గొల్ప దటందువా సఖీ!

గోవులు గోపగోపికలు
కోరిక లీరిక లెత్తు బృందయం
దే విభవమ్ముకై మనసు లిచ్చి
పగళ్లను రేలుగూడ మో



దావహులైరో, ఆ వనరు
హాళి మెరుంగులు తీవెబోంట్ల నీ
ర్కావి చెఱుంగులున్ విరుల
రంగులు కన్నులఁగట్టునే చెలీ! ౮

మోసులు దేలి పచ్చికలు
మోపగుటన్ తెగమేసిమేసి క్రీ
డాసరణిన్ జెలంగుచు, త
టంబులఁ గ్రుమ్ముత్తను కోడె, లావు, లా
యాసకరప్రవర్తనలె
హాయి సుమా! హృదయంబు మెచ్చి మో
దాసవ మాను చోటుల, వి
హారములం దలతల్ స్ఫురింపవో! ౯

పురి విదలించి నెమ్మి, పరి
ఫుల్ల విచిత్ర సహస్రనేత్ర సం
భరిత తృషోపశాంతిఁ జరుపన్
దలఁపెట్టి మెడ న్నిగిడ్చెనా!

సరభసచిత్తవృత్తముల
చాయలు మోమున దోఁచు నేల? ఇ
త్తఱి బ్రకటింతే నీ చతుర
తావిదుషీత్వము లింపుగా జెలీ!" ౧

చిటికెనవ్రేలితో జెలియ
చెక్కను మీటి సుశీల పల్కె "దు
ర్ఘటమగు ప్రశ్న వేసితివి
కామిని నీలసుదీర్ఘవేణియం
దెటులొ భుజంగియన్న తలఁ
పెక్కగ నెత్తె మెదడ్ గ్రసింప, నం
దుట కను వుండమిఁ నిలచె
దూపయినట్టులు వేణి భద్రమే" ౧

అనుచు తట్టె బ్రభాత అయ్యబల యంస
భాగముఁ శేతనవ్వుల సోగకనుల,
ఆపె గ్రహియించి తనవేణి వైపు జూచె
వ్రేలుచుండెను ముందు హారాళిలోన. ౧

" సహజకౌటిల్యయుతశిరోజముల నెంత
యణచి దువ్వి న సరియగు టరయ గలమె
వక్రగతు లంత సంచారభాసురములొ
సరళపథములు కంటకసన్నిభములొ. ౧౩

అనుదిన మా స్థలంబున సు
ధాధరవేణుకలస్వనంబు లే
యనుపమనీలనీరదశు
భావహ తేజము రాల్చుచుండ నె
మ్మన మలరింపుచుం శిఖి స
మాధివిలీనసుఖాన త్రావెనో
కనఁబడ దా మహాత్ప్రితిమ
గ్రక్కున దోఁచె తటిత్సజీవద
ర్శన మన నాత్మ రాగరమ
రంగులు మారెను బర్హి మోహమునన్ ౧౪

చల్లని శ్యామలామలుని
శబ్దనిషేవణమందు జిక్కి సం

ఫుల్లములైన మొగ్గలును
బోదియలన్ గననీక చుట్టు ప
ల్లైల్లెడ గ్రమ్ము పర్ణముల
హేళియు, నుయ్యేల లూగు పండ్ల కొ
గిల్ల హళాయల్, ఎలుంగుదె స
ఖీ! మరపించిన వేమొ రాధికన్. ౧౭

తలఁపులు పాఱ వింటిపయిఁ,
దన్మయమొందు సుఖానుభూతి ఆ
వల నొన గూడదో, వనని
వాసమె తియ్యని పున్నమయ్యెనో,
జలము గ్రహింప వచ్చెనని
చాటును భాండము చెంతనుండి, ని
ర్మలమురళీరవంబునకు
మళ్లెను రాధ హృదాన్త రెట్టివో? ౧౮

అనుడు సుశీల, పల్కె నవు
డా కలభాషిణి నవ్వి "ప్రేయసీ!
పనులను పాటలన్ మఱచి
భామిని యాగతి సంచరింప, నే

 వత్సలుడు

మనుకొని ధర్మసూత్రముల
నాడి హృదాస్థల నిర్ణయింపగా
జనునో తదీయభారమును
జక్కగ నీవె వహింప యోగ్యవే." ౧౭

మధురతరమగు మాధ్వీకమణికమందు
గ్రావనిభమయ్యె ఖండశర్కర కరంగు
కరగవలెనని పుష్యరాగమున కేల
ఆర్ద్రిహృదయము ప్రాక్తనాహ్లాదఫలమొ ౧౮

జలదసుకుమారి ముద్దుముచ్చటలతోడ
వాసపాలిచ్చి పెంచిన బాలశాఖఁ
గూలజేయుట కే పగ కులిశమునకు
ప్రకృతివైరుధ్యములకు కారణము కలదె? ౧౯

నిలువు నీరైన తల్లి కన్నీటి బొట్లు
పసచెడిన బిడ్డ కారోగ్య మొసగు నేని
పారమే లేదు ప్రేమవాఃపూరమునకు
మానదండంబుఁ గొని చను మాధ్య మేల ౨౦

పెదవి గదలింపక సుశీల మెదలకున్న
తెరలు తొలగిన విచ్చుకర్ణదీవులందు
భావవృక్షంపు మోహనప్రసవగతుల
మందమందారవంబులు మనసుఁ గలఁచు. ౨౧

వజ్రనిర్భిన్నమై బాధపడు నటంచు
రత్నమును గాంచి వగ గొన రమ్యమగునె
ఏ సుభగవక్షసౌందర్య మినుమడించి
ఎట్టి ప్రణయాంజలికి చోటు నీయగలదొ. ౨౨

మౌననిశ్చేష్టయౌ సతి మనసునుండి
వెలువడెను వాక్య మొండు గంభీరజలధి
మునిగి తపియించి తెప్పరిల్లిన విధాన
చోద్య మొంది తటస్థగా జూడ చెలియ. ౨౩

“ కటికిచీఁకటిపొరల్ గడవఁ దోవను జూపు
దివ్యవిద్యుత్తు సందేహపదమొ
వడసోఁకి నీడకే వాఁచిన దమిఁదీర్చు
నంబుదచయము శంకాస్పదంబొ

కొలని దేలిన నీరములు గ్రోలి నవ్విన
సరసిజాననము సంశయకరమ్మొ
పాలానుచుఁ బసివ్రేలఁ జెక్కిలి గీఱు
మాతృలాలితుఁ డనుమాన్యుఁ డగునొ

విమలహృదయాంతరాళగోళమున వెల్గు
ప్రేమచంద్రుఁడు నిష్కళంకామృతఖని
ఛాయలే యుండ వచట విశ్వప్రదీప్తి
అనుభవాంజన మెఱుగని కనుల కిరులె. ౨౪

అది సమత్వప్రాప్తి యొదవుటకై మనో
రాగముఁ వెదజల్లు యోగమేమొ
అది కర్మకౌశలం బిది యని చూప దీ
క్షాగతిఁ బూనిన యోగమేమొ
అది చిత్తవృత్తుల నణచి యేకాగ్రత
నొందుటకై నేర్పు యోగమేమొ
అది పూర్ణసన్యాసపదమున డాఁగి బా
హ్యార్థగతమై నిల్చు యోగమేమొ

ఆ విమలదృష్టు లా వినయాతిరేక
సాధుసౌశీల్యనైసర్గికాధివాస
భాసురాకార మే లక్ష్యభావ మగునో
మందమతులనియో తెల్ప మనసుపడవు ౨౫

లోకజనయిత్రి! రాధికా! రోసి రోసి
కుటిలపంకిలగాఢాంధకూపజగతిఁ
గాలు పెకలించి నిశ్చింతఁ గనెడి తెఱఁగు
తెఱుకపడవేమొ నీ తత్త్వ మిముడకున్న. ౨౬

లోకప్రస్ఫుటధర్మవేత్తలు వయో
లోలత్వసిద్ధాంతముల్
కాఁకల్ తీరక లేవనెత్తినను, శం
కాఖడ్గపాణుల్ మన
శ్శోకానర్గళరక్తకాంతులయి సం
క్షోభింప రంగంబునం
దే కోర్కుల్ ధృతిఁగూర్చునే జనని! ని
న్నీ రీతి నవ్వింపగన్. ౨౭

తెలియగలేవో ఏ విమల
తేజము లోనను జేరి నల్దెసల్
బలసి సమస్తమ్మున్ దన బ
లంబున గెల్చి నిరంకుశప్రభా
విలసితమై జగత్ప్రళయ
వేదననైన దృణీకరించు ని
ర్మలహృదయపరిపూర్ణజయ
మాధురిమల్ ప్రచురింపజేయునో" ౨౮

అను నుడు లా సుశీల వద
నాంబుజమ్మున్ బయలొంద, గిరురినన్
గనులను నిల్చు బాష్పజల
కణకణావళి అపరియత్నతన్
దానికె ప్రభాత మోముపయి
దోషయుతంబులు కాని పల్కు లే
మనసుఁ గరంగజేయ వను
మాన విదాహము లారిపోవఁగన్. ౨౯

నవనవాలోలచూతపల్లవపు కందుఁ
జీల్చి వైచెను పిక మను చింత యేల
కలకలకషాయసురభిళకంఠ మెత్తి
వేణువీణాతిశయగీతి విసరు నేమొ. ౩౦

ఓపగ రాని నిందుతమి
నొక్కపరిన్ జెలిఁ గౌఁగిలించి "దు
ష్ప్రాపపరీతనై యటుల
బల్కిన నేరము సైపవమ్మ నే
నీపయి వాదులాడ నని
యిద్దియె బాస నొనర్చెదాన సం
తాపము మానవే చెలియ !
నాయెడఁ గూర్మిఁ దలంతువేనియున్." ౩౧

అని వచించి ప్రభాత తా ననుఁగు చెలియ
చిబుకతలమును బుడికి లేఁజివురువ్రేళ్ల,
స్నిగ్ధమతికి సుశీల కన్నీరు జిలికి
ముద్దుముగ్గులు దీర్చెఁ గపోలయుగళి. ౩౨

ఉగ్గుఁబాల్ ద్రావు చుయ్యాల లూఁగి యూఁగి
పండ్లు మొలకెత్త గుజ్జెనగూండ్లు మెసవి
బొమ్మపెండ్లిండ్ల సూత్రబంధమ్ము నొంది
పెరిగిఁ తఱుఁగని చెలిమి యీ తటిని విడునె 33

మూఁత విడిపోవ పంజరమ్మును గదల్చి
గగనసీమంతిసీకంఠ మెగసి కవియ
రెక్క లల్లార్చి పోవు శారిక విధాన
సూనమాల సుశీలకంఠాన నిలచె. 3౪

అంత నాయమ హృదయ లతాంత మెట్టి
భావలతికలలో జిక్క వచెనో యెఱుఁగ
లేము తేనియఁ బొగపిన వేము యనగ
పలుకుతునకలు వెడలె ప్రభాతవాణి 3౫

" చెలియా ! రాలిన పారిజాతములలో
చెన్నొందు ధావళ్యమం
జులతన్ నిల్పిన రాగనాళికల ని
ష్ఠ్యూతంబులయ్యే పరీ

మళముల్, పీల్చుచు నేర్చి కూర్చితిని. ఈ
మాలాపరిష్వంగవే
శల నేవైన గవోష్ణతల్ జెలఁగి యు
ల్లం బింత నొప్పించెనే ౩౬

పెండ్లిపిల్లను వరుని చేఁ బెట్టువేళ
వెన్నఁబోలిన హృదయాన కన్నతల్లి
కరఁగి కార్చెడు కన్నీటి కాల్వలందు
వేఁడి యుంట నెఱుఁగవో వెఱ్రిదాన ! ౩౭

చలి విదల్చెడు మాఘమాసప్రభాత
వేళ తేటఁగా బాఱు కల్లోలినీజ
లంబులందేలియాడు ధూమం బదేల ?
వెచ్చదన మంటనే కద పిచ్చిదాన ! ౩౮

పూలరాణి గులాబికై కేలు చాఁచి
ముల్లు సోఁకె నటంచు వాపోవఁ దగునె
మలయచందనతరువును మెలుచుకొనిన
కాలసర్పంపు హృదయ మే కవి గణించు. ౩౯

ఎంద తొందఱో కోవిదు లెట్టయెదుట
సుతుని గీర్తింప జనకుఁ డసూయ జూపి
యీసుఁ గల్గించు పల్కులనే వచించు
నోర్వలేడేమొ పుత్రకాభ్యుదయ మతఁడు. ౪౦

కనుఁగవ విన్నఁబోవ ముఖ
కాంతుల నెచ్చట డాఁచినావొ, వి
చ్చిన బువుగుత్తులన్ విఁడగ
జేయ మొగంబును మోడ్చుకొన్న తీ
వెను గనినట్టు లాయె; తగ
వే! యిఁక లేవె దినంబు లింతి! యా
ననమును విప్పు మింక మఱి
నాఁడు హసించు లతాగతిన్ వడిన్. ౪౧

ఎపుడో పోయిన జీవరేఖ లపు డే
యే వెల్గులం జిల్కు మిం
టిపయిన్ జేర్చెనొ కాంతిపూరములు, నిం
డిన్ నేఁటి కీ భాండికల్,

జపియింపఁగ బని లేదు, లెమ్ము చెలి! యి
చ్ఛాపూర్తి ర మ్మింక, వింత
పనుల్ జేయుద మింపు సొంపు లిగురె
త్తఁగ గీర్తనల్ బాడుచుఁగ." ౪౨

అనెడి మధురానురాగవేల్లనమువలన
మేలుకొని, సల్లిపోయిన మృదువిపంచిఁ
దంత్రులు బిగించి స్వరములు స్థాయిఁ గూర్చు
పోలిక సుశీల ఆత్మను పొదిపి పలికె. ౪౩

" లలితలలితప్రసూనపాత్రమున స్వాదు
మధుసుధలు నింపి నల్లని మాయపొరలు
గప్పి నను మోసపుచ్చితె! విప్పినపుడు
బయలుపడినట్టి శుభ్రశోభ లివి నావి. ౪౪

ఐన నిది యేమి? విస్మృతి పాలఁ బడితొ,
తోఁచకుండెనొ భవితవ్యసూచనములు
అల్లితివి పూలదండ నే యాశయమున
నా పవిత్రంపు సత్కృతి నాపఁదలఁతె" ౪౫

వత్సలుడు

నాఁ విని వే ప్రభాత వద
నంబున విన్నదనంపు పీచికల్
కోవలు కోవలై చెలఁగి
కూతలు కూయ, "వినీలకుంతలా !
పూఁవుల తూఁగు టూయెలల
పోకిళు లింక శమింపలేదు నీ
వే విరిగుంపుతో మురిసె దే
యని లేచె మరాళి పోలికన్. ౪౬

" ఆచరించితి నేనేమి యఘము లతివ !
అలరు కూనల యాటపాటలను గాంచి
క్రింద కొరగిన బిడ్డల నందికొనుచు
తల్లి నయ్యెద కానేపు; తరలిపోవ ౪౭

రమ్మ, జాగేల?" నని సుశీల చెలికరము
కరమునఁ దవిల్చె; సాగి రా కాంత లిర్వు
రుపవనవిలాసశోభల నపనయింప
దీక్ష బూనిన మూర్తి మద్దీప్తు లనఁగ. ౪౮

ద్వితీయ

హ్రాలవు సీడ లే దెసకఁ
వారితమై పరతెంచు నాతప
జ్వాలల హవ్యమై తనువు
బాయఁగఁ బ్రాణము లొప్పకుంట, వి
శ్వాలయమందు జీవి యొకఁ
డైన బయల్పడ దెంపుసేయ డే
మూలల డాఁగెనో తనదు
ముప్పును దా దొలగించు కోర్కులన్. ౧

వత్సలుడు

పవనుని లాలనల్ జెలఁగి
పాఁపెడుబో వడతాఁకు లన్నచో
నవనవలాడు లేయిగురు
నాల్కల వ్రేలఁగ వైచి వల్లరీ
యువతులు వాడివత్తలయి
యూర్పుల నోర్పులఁ దక్కి రెల్లెడన్;
రవికరతాపమే యిటుల
రాయిడి బెంచ భరింపరాదు ఎ
న్ని విధములైన వస్తువులు ప్ర
ణీతములై దురదృష్టఁ డేడ్చునో! 2

వలపు వెన్నెలఁ దేలఁపిన వయసుపెడఁద
కాలనియతిని వెలుఁగును గోలుపోయి
నిరవధికమైన శాశ్వత కిరవగు గతి
సరసులెల్ల మరీచికాకరము లయ్యె. 3

పుడమియిల్లాలి సీటికిం గొడిసి లాగు
తరణి దుండగమును శాంతిపరుపఁ జూచు

జగతిపై కోరచూపుల సెగలు రువ్వి
మండి పడుచుండె నతఁ డెదు రుండ డెఁవడు. ౪

పైరుపచ్చలఁ గులికిన పంటభూమి
సస్యసంపత్తి తొలఁగ విషణ్ణయగుచు
శిథిలమైనట్టి పూర్వప్రసిద్ధ నగరిఁ
దలఁపునకు దెచ్చు తెలియవు దైవకృతులు. ౫

అపు డొక బాటయందు కన
నయ్యె గరంబున దండ మూని, గా
టఁపు చెమటల్ స్రవింప, గడు
డప్పిని రొజుచు, డొక్క లంటు పా
పపు కడు పాకఁటన్ ముదుత
బారి వనారిలు వృద్ధనారి: ఎం
డ పొడలవేడి నాపుట కొ
డంట గనంబడ దొక్క పాతయున్. ౬

పొగ లెగయఁజేయు వేఁడి దుమ్మున పదంబు
లటులె జరపగ దలపడి యాపె యొకట

సోలివడె; పెల్లుమని నేల పీ్రిలె నపుడె
దుత్త కాఁబోలు అబిడ తోడునీడ. ౭

నికట సుమవాటిలోని పర్ణకుటి వెడలి
పరుగిడుచు వచ్చె యువకుఁ డొక్కరుఁడు వేగ,
చెవుల బడియెనొ భాండికాజీర్ణవిరుతి
దిక్కుఁలుగని యామె సందేశ మనఁగ. ౮

మూపుపై వృద్ధకాంతను పొందుపఱచి
దండ మెత్తుక చేరె నాతఁడు కుటీర
సీమలోనికి, పెన్నిధి చిక్కినవుడు
తహతహంపడు పేద తొందరను గలిగి. ౯

మృదువగు శయ్యా నాయమను
మెల్లగ జేరిచి శైత్యసేవలఁ
పదిలముగా నొనర్చినను
వల్లు గదల్పదు రెప్ప లెత్త దా
ముదుసలి; అట్టి తెన్నునకు
భగ్నహృదంతరుఁడై యతండు గ

ద్గదరుతి బల్కు-; నెవ్వియొ వి
కాసములే పొడకట్టు వాక్కులన్. ౧౦

" తెలియఁగఁజాల మా ప్రకృతి
తీరుచుతీరువు లీ జగాన, వం
తల గృశియించు ప్రాణిపయి
తారసిలున్ విపద్విగపాతముల్
నిలువక నొండు రెండయి గ
ణింపఁగ రానటులై, ప్రశాంతు నే
బలయునుగాని క్రూరు దలఁ
పన్ సమకట్ట వదేమి పాపమో ! ౧౧

పూట గడవని బీదల పుట్టి ముంచి
సౌధతలముల మెత్తని శయ్యలందు
బింకముల గిల్పు ధనికుల వంక జనవు;
ఎట్టి మోమోటమో వాని కట్టిచోట ౧౨

పట్టెడు కూడు లేక పలు
పాట్లను లోనయి కుందునట్టి యా

పొట్టకు తోడు నీరయిన
పుట్టక లోనికి నాల్కలాగ ఏ
పట్టును లేక శోషిలి వ్రి
పాతము నొందిన కాయమున్, జరా
ఘట్టన, సూర్యతాపము; వ్రి
గల్చుఁడెపో జగదీశుఁ డిట్టిచో. ౧౩

మొగ్గలో డాగి పూవున ముడిచికొనియు
పిందెయై కాయ యయ్యు పసందు జిందు
దోరపండయి మాగుడుకారు గడచి
రాలనున్నది, రాల్పగా శూలమేల ? ౧౪

జగదధిష్ఠానమై యొక్క సత్పదార్థ
ముండనేయున్న సమభావ ముండ దెట్లు ?
తనదు సామ్రాజ్యమందు దున్కి గనినజీవి
బిడ్డయేకద ! తండ్రి విద్వేషి యగునె ? ౧౫

పాపపరిణామమను యుక్తి బన్ననేల ?
సత్పథంబుల సంచారశక్తి నిచ్చి;

సాగిపొమ్మని పాథేయ శకల మిచ్చి
ఏకరీతిగ దర్శింప శోక మున్నె ! ౧౬

'భాషలు మూగలై తలలు
వాల్చె తదీయసమగ్రశక్తి ని
శ్శేషముగా వచింపదగు
శీలము లేమి' యటందు; రెందు కీ
శోషలఁ ద్రోసి జీవులను
చూర్ణము గాఁగఁ దపింపఁజేయు దు
ర్భీషణకృత్యముల్, జగతి
వేపక సౌఖ్యము లీయఁజాల దే ? ౧౭

నిరతసుఖసాగరము నీఁద మరగి మఱచి
తనదు కృతికి కృతఘ్నులై తలఁచ రనెడి
భీతియేమొ ? సకాముఁడే విశ్వనేత !
దేహధారుల కింకెంత తీవ్రకాంక్ష ? ౧౮

'భూతముల కద్ది వేఱను బుద్ధి తగదు
అణువు మొదలు సజాండమ్ము దనుక నిమిడి

తానె చూపును తనదులీలానుభవము
నంతమే లేని రీతుల' నన్నమెడల; ౧౯

నిఖిలజగముల నిండిన నిర్మలాత్మ
భూత భూతంబునందు విభూతి నిల్పి
అవిరళానందమే నిత్య మనుభవింప
కేడ్చుకేల ? సదానందమెట్టు లవుడు ? ౨౦

ఏడ్చునది దేహ మాత్మ కే యేడ్పు లేద
టంచు బల్కిన, సర్వగతాత్మ దేహ
మందు లేకుండెనే, దేహ మాత్మయేమొ,
ఏడ్చునెడ దేహ, మాత్మయు నేడ్చె నల్లె. ౨౧

ఉన్న దనిపించు సృష్టిచిత్రోదయమ్ము
కలదు కలదన్న నిట్టి యాగడము లందు
లేదు లేదని నమ్మిక లేకపోవు
నున్నదో లేదొ నిశ్చయ మన్న సున్న." ౨౨

ఇటు లేదో తుదిలేని భావపథమం
దేశాంతసంచారసం

ఘటితంబైన మనంబు నే మనక, అ
క్కాంతాస్య కాంతార ప
ర్యటనాదక్షత నున్న అక్షులకు జీ
వాంకూర సందర్శన
స్ఫుటమర్యాదను నిర్ణయించి వ్యజనం
బుగ కేల నాడించుచున్ ౨౩

గడియలు యామముల్ కదలి
కాలధునిన్ మటుమాయమైనఁ గాం
చడు వనవాటిఁ బర్విన ప్ర
శాంతపు సాంధ్యరుచిన్, వినఁడు జెవిం
బడవౌ శకుంతసంతతుల
పాటలఁ బొంగు నినాదమాధురుల్,
తడవెను గాని బాలుఁడు సు
తారముగా పృషదశ్వుఁ డేమగున్! ౨౪

రేకులమొగ్గబోను వద
లించుకొనక ద్వరపడ్డ సౌరభా

వత్సలుడ

నీకము వోలె చూపుగమి
నేర్పుగ రెప్పల నెత్తి వచ్చు చే
యే కడలందు నిల్వ స్ఫురి
యించెనొ వత్సలు మానసాళి
కూరీకృత బాంధవంబయి ప
లిక్కి సమర్పితఁ జేయవచ్చినన్; ౨౫

కుదురుఁ దొలంగనీక పెఱ
కొంకలన్ జవిజూడనీక నె
మ్మది బదలించి వత్సలుఁ డ
మంగళముల్ శమియించెనంచు నా
ముదుసలి దేహమున్ నిమిరి
మోమున గీల్కొని నారచిక్కులా
గొదవెడు మూర్ధజాళి నెగ
నొత్తి కృపామయమైన జూడ్కులన్ . ౨౬

ఆమెఁ గనుగొని "అవ్వ నీ కేమి వలయు"
ననఁగఁ గర మెత్తి పెదవుల నంటి చూపె

అగు బిపాసయె యని యాతఁ డవల నున్న
భానలోనున్న నులివెచ్చ పాలు ద్రావు. ౨౭

ఏటినడిదిబ్బఁగల తుంగ నీటివడికి
వ్రాలి యల్లాడి పొంగుహొరంగు తగ్గి
పోవఁ దలయెత్తునటు లవ్వ లేవగలిగె
యువకుఁడందిచ్చు చేతుల నూఁతఁ గొనుచు. ౨౮

అటుల గూర్చుండి శయ్యపై నరసి దిశలు
భయమొ విభ్రాంతియో పైన బడినయట్లు
వీడ నుంకించె తల్పముద్వేగఫణితి
'వలదు వల' దని వారించి పలికె నతఁడు. ౨౯

"తల్లి భయమంద నిందు గతం బదేమి?
అమరిచితి నమ్మ! ప్రేమతూలమున శయ్య:
ఉపసమున డాఁగు క్రూరాహి గుణము లుండ
సిరుల పుట్టల బుసకొట్టు పలువు కాదు. 30

మెఱుఁగుడుఁ బైడిదుమ్ము నును
మేనుల బూఁత లలంది లోని చి .

త్తరువుల వ్రాసి యుంచిన గ
తంపు భవిష్యపు వర్తమానపుఁ
దురితరహస్యరూపకవి
నోదములందు విదూషకాంశచే
విఱిచిన వంశచూతముల,
ప్రీల్చిన సంపదప్రోగు లెన్నియో
మెఱుఁగఁగ నీక చిల్కనగ
వీను మదాంధుల దాటి వచ్చితే ౩౧

జననీ! లేమిడిముండ్లబాటఁ బయనిం
చఁగ లేచి నీ వింత దాఁ
టిన లెక్కింపఁగరాని వెల్లువల, దీం
డ్రింపుల్ బ్రసారించి త్రోవను
బంధించిన గండుకొండల, గుహా
భాగంబులన్ వీడి యా
ర్చిన మాంసాశనసత్వయూథముల నే
రీ తీర్పువా రొక్కరేఁ? ౩౨

ఆ కడగండ్ల పారముల
నబ్బిన నీతులసొమ్ము దాల్చి శో
భాకరమైన నీమెద బృ
హస్పతి కందని లోతు తేటనా
జూకుల నెన్ని నేర్చినదొ,
సూత్రము లల్లు తపఃపయస్సు లెం
దాఁక గడించి పెట్టినదొ,
దాఁపకు మమ్మ! సుతుండ నయ్యెదన్. 33

నీదు హృదయాలయమునందు నిత్యపూజ
లంది, అందాలపిండెదై యనుభవంపు
మాలికలఁ దాల్చి మెఱయు నమాయికంపు
దేవి భజియింతు నిర్మలజీవకాంక్ష." 34

అన విని వృద్ధురా లను "మ
హాత్ముఁడ వెవ్వఁడ వయ్య నే నెఱుం
గను. వినలేదు కర్కశజ
గంబున మున్నెపుడైన ప్రేమభా

జనమగు నీదు స్వాంతపుటి
చల్లెడు దివ్యమరందవాక్కు లో
యనఘుఁడ నీవు వత్సలుఁడ
వౌదువె! యీ వనవాటి నీదౌకో! ౩౫

"ఔ" నని ద్వారదేహళి న
పాంగమునన్ దిలకించె నాతఁ డే
దో నినదంబు వీనులకు
దోఁచిన యట్టులు గాగ; నంతఁ జేఁ
బూనిన పల్లెరంబున స
మున్నతమై కనుపట్టు కోరకా
మ్లానగుళుచ్ఛమో స్రజమొ
మాటికి వ్రేళ్ళుల జక్కఁ జేయుచున్ ౩౬

సాంధ్యశోభల వెలయు వాసంతలక్ష్మి
కావి చివురాకువలువ మైదీవె నొలయ
మాధవుని జేరు సుకుమారమాన్యగతుల
నిలచె వచ్చి సుశీల వత్సలుని యెదుట. ౩౭

తడయక పల్లెరంబు వసు
ధాతలి డించి, వినమ్రమయాచు, నే
బిడియపు తాఁకులన్ మనసు
ప్రేముడిఁ జేరఁగనీక; పొంకమై
ముడివిడనట్టి మల్లియలమొగ్గల దండకు
మధ్యమధ్యఁ గన్
వషాడు గులాబిగుత్తులు జ
వాసుమముల్ కళలీన, గ్రిందుగా
నడుమను వ్రేలు మాలతుల
నాణ్యపు కుచ్చుల నంటి సంపెగల్
దడఁబడి క్రింది గోరటల
దట్టపు కౌఁగిలి వీడనట్టి, యా
ఒడుపుల పూలదండను శు
భోత్సవదృష్టులఁ దీసి, మెల్ల నా
పడఁతుక వైచె వత్సలుని
భవ్యగళస్థలి నందగింపఁగన్.

(౩౪)

దాన గడియించుకొన్న బంధనము బలము
మాన మెడసేసి "చెలియ! యే కోన కరుగఁ
దలఁచి యిటు వచ్చితే దారిఁ దప్పి" యనుచు
బలుకు నాతని నిందుచూపులను ముంచి; ౩౯

ఎద విదారించు నఁలకువ నొదిఁగి యొదిఁగి
తలఁపులెత్తిన మాఱుచూపులా యనంగ
నశ్రువులు చింది నునుఁజెక్కులందు దొరల
నాపె వచియించు వినయమోహానపు నుడుల. ౪౦

" ఆత్మ కధినేత దూర మైనట్టి తఱిని
కనుల ముకుళించి జగతిని గనక, దైవ
వశతఁ బ్రియుఁ డబ్బి 'నళిని! నెవ్వగలఁ గుందు
దెవరికొఱ' కన, బదులది యేమి సెప్పు? ౪౧

కటికరాచట్టుగముల గర్కశపు వనుల
భోరుభోరున నేడ్చుచు బోయి, తుదకు
చెలుని గని; కౌగిఁటను జేర్ప జేతులెత్త,
నతఁడు 'మన నేడ' నన ధుని యను నదేమి? ౪౨

మబ్బుతెర లెండవెలుఁగుల మఱుఁగు పఱచె;
వాఁడిచూపులె కల, వగపడదు నీడ;
నీడ యేమాయె? జలదమె నికృత మగునా
భానుఁడే నిర్దయుండని పలుకవలెనా!"

ఊహల దొంగిలించి మన
సూఁచు నెలంత గభీరవాక్కుల
వ్యాహతవృత్తి నాతని దృ
గంచలముల్ జెలిచూపులందు వ్యా
మోహము నొంది లీనమయి
పోవునటుల్ బచరింప; నంతరా
నేహ నెఱుంగ రించుకయు
నిర్వురు గూడ ప్రభాత వచ్చుటన్.

వచ్చిన వచ్చుచే మృదుల
వల్లుల నల్లిన జల్లిబుట్టలో
దెచ్చిన ద్రాక్షలున్ మనసు
తీపిని బెంచు ననంటి మావి పం

డ్లచ్చట డించి వేగ కుటి
యందున మున్నె కలట్టి చిత్రముఁ
ముచ్చట లాడఁ జేర నన
బొందుఁగ నిల్పె మరొక్క చిత్రముఁ. ४१

అంత శయనీయమున వృద్ధకాంతఁ గాంచి,
కొంత తడవున కాతని కోమలాస్య
బింబమును గాంచి, మిగుల నిర్విణ్ణయగుచు
శయ్య కావల మెలమెల్ల జరగి తలఁచు. ४८

" ఈ యనంత వసుంధర మోయు తమము
నందు తడవుచు నిల్చు పాంథాళి కెట్టి
విద్యుదుద్దీపకళికలు వెలుఁగునట్టు
లా మహాయంత్ర మాడునో యేమి తెలియు. ४९

ఈ మహాంభోధి లేచి గర్జించు భీక
రోగ్మిచక్రంపు టొగలలో నుడికి యుడికి
అడుగు బట్టంగ మునిఁగిపోయెడి పదార్థ
లవము లా రాజు నౌకను గవియు నెన్నొ. ५०

ఈ దురంతాగ్ని శిఖలలో నిగిరి యిగిరి
కరుడు గట్టిన జీవవాఃకణము లెన్ని
కరఁగి నిత్యస్రవంతులై గణనఁ గనునో
ఆ యమృతరాశి పనుచు శీతానిలముల." ౪౯

వత్సలుడు

తృతీయ


ఆ విచిత్రపుటనుభూతి నతని యెడఁద
పూనె సంచారములు నిద్ర లేని కలల;
ఆఁకలి యటన్న ముసలి వాక్యములు పైని
యదిమి నట్లైన, గబగబలాడు నతని; ౧

"శ్రమపడఁగ నేల? లేమె వత్సలకుమార!"
యనుచు వారించి ఫలముల నంది తెచ్చి
వృద్ధనారిఁ బ్రభాత తిన్పింప దొడఁగె
మృదులహృదయము నవనీతసదృశ మేమొ! ౨

అంతఁ వత్సలుఁ డాపె దిక్కరసి స్వ
స్థావస్థకుఁ వచ్చు చో
కిం౦ తాలస్యము జేసె గాని, యపుడే
“ఇంతీ! భవత్ సీమలో
సంతోషంబెకదా సమస్త” మన “వి
జ్ఞానంపు శంపాలతా
స్వాంతజ్యోతికి స్నేహ మే మిడితి! ని
స్సంతోషమా ప్రాజ్ఞుడా!” 3

అనెనో లేదో ప్రభాత, పల్కెను సుశీల
“సఖుఁడ! మీ రాధవెనుక నీ శ్యామలుండు
ముగ్ధమోహనవైదగ్ధ్యమూర్తి యగుచు
తొంగి చూచును చూచితే దొంగతనము?” ౪

అపుడు గ్రిరున బొంగర మటుల తిరిగి
కనియె వెనుచక్కి నందాత్మజుని నతండు
తీర్చిదిద్దిన శృంగారదీప్తి ధగిత
చిత్రఫలకంబునందు విచిత్రగతిని. ౫



ఏ విపినవాటి శాఖలం చిగురు గొరికి
గళము సవరించి పాటతీగెలను లాగ
పరుగు లెత్తెడి యూతని భావపికము;
పరవశత నొందు దృష్టిలో బలుకఁ డతఁడు. ౬

చలువ సుమముల తుంపురు లొలుకఁ బోసి
ఏ సుధాంశుని తరగలు త్రోసినవియొ
లలితగీతప్రవంతికాలాపగతుల
పికము సడలించు గళవిపంచికపు శ్రుతిని. ౭

" ఓ మహాభాగ ! ప్రేమరాశీ ! మనోజ్ఞ
రూపలావణ్యచిత్రప్రతాపవిజిత
నిఖిలవిపులాధిగతవస్తునిచయ ! చతుర !
విదితవిశ్వాంతరాళ ! నీ కిదె నమస్సు. ౮

ఓయి ప్రేమాంబువాహ ! నీలోత్పలముల
వన్నె వడిఁగట్టి మెదిచిన చిన్నియొడలు
పైఁడి నిగ్గుల మిలమిలలాడు: రాధి
కాతటిత్సుమవల్లి చెంగట యిదోహో ! ౯



ఏ విపినచూత శాఖలం దిగురు గొరికి
గళము సవరించి పాటలీగెలను లాగ
పరుగు లెత్తెనొ యాతని భావపికము;
పరవశత నొందు దృష్టిలో బలుక డతఁడు. ౬

చలువ నురువుల తుంపురు లొలుక బోసి
ఏ సుధాధుని తరగలు త్రోసినవియొ
లలితగీతిసవ్రివంతికాలాపగతుల
పికము నడపించు గళవిపంచికవు రుతిని. ౭

" ఓ మహాభాగ ! ప్రేమరాశీ ! మనోజ్ఞ
రూపలావణ్యచిత్రప్రతాపవిజిత
నిఖలవిపులాధిగతవస్తునిచయ ! చతుర !
విదితవిశ్వాంతరాళ ! నీ కిదె నమస్సు. ౮

ఓయి ప్రేమాంబువాహ ! నీలోత్పలముల
వన్నె వడిఁగట్టి మెదిచిన చిన్నియొడలు
పైఁడి నిగ్గుల మిలమిలలాడుఁ: రాధి
కాతటిత్ సుమవల్లి చెంగట యి దోసహాం ! ౯

నీవు త్రవ్విన గీతాసరోవరమున
మునుగు నతి యని సంకల్పమును బఠింప
నిచట నిల్చితివే పురోహితుని భాతి !
ఆమె పైజాముఁ గాంతు వందేమి యాశ ! ౧౦

నీవు నిల్పిన విశ్వంభరావరణము
కలికుతారాహార్తి నెత్తు రొలుకఁబోయు
కలరు ధన్వంతరులు కోఁతసళువు రేఁప;
ఊదవా మంకి? నీఁక లేదు లేదు మందు. ౧౧

ఎన్నటి ద్వాపరంబు? గతి
యించితి వెన్నడు గోకులంపు బల్
వన్నెల పూలతోఁట నెడఁ
బాసి శ్మశానపు వాటిఁ జేసి? నీ
వున్న దినాల బృంద విబు
ధోపవనం బల పల్లవాళి సం
పన్నసురాళి గోపిక లు
పజ్ఞలు ధేనువు లిందిరాంశలో! ౧౨

రారాజుల్ బహు భోగభాగ్యముల నా
రాధించి బాహ్యంగ రే
ఖారమ్యంబుగ సంచరింతు, రిఁక కాం
క్షాధూమమం డాత్మ లే
యే రాపిల్లకు చీకి చిక్కఁడివో వె
ల్గే కానరా దింత, బృం
దా రాజ్యంబున గొల్లబోయఁడ వనం
తజ్యోత్స్నఁ బండింతువే! ౧౩

లేవు మణుల్ సువర్ణపు విలే
పనముల్ తనువంటి, కానలో
తీవెలు రాల్పగా గొని కు
దిర్చిన పూవుల మాలలున్ మయూ
రావమతంబు బర్హము ను
దంచిత దివ్య విభూషణంబులో
నీ విమలంపు శోభఁ గని
నిలువ్వన గుళ్లరె రాజరాజులున్! ౧౪

ఏవో నీ తలఁ గుప్పవోసెను పురా

ణేచ్ఛాకవివ్యూహకం

బే వార్త నిరసించు గాథలు, నిజం

బెట్లందు? కాలాబ్ధిలో

జీవుల్ యాత్రలు సేయ నైవఁబడె నీ

చే గాదె గీతోడుపం;

బా వార్త ప్రకటింప నేర్పినవి కా

వా రాధ కా గానముల్! ౧౫

'సుఖమో దుఃఖమొ పాలఁబడ్డ దెదియో

శోకింప కుప్పొంగ కీ

నిఖిలాజాండసమీరకరంగమున ని

ర్ణిందుర్నిండవై పుత్ర! క

ర్మఖనిత్యంపు పతాక నిల్పుకొని పో

రన్ జారిపోరాని దే

సుఖశస్త్రంబొ పరిగ్రహింపు'మని నీ

సూక్తుల్ ప్రబోధింపవో! ౧౬

 వత్సలుడ

ఒక్కొక్క పత్రిక వాద్య మది
యొక్క శ్రుతిగా గాని సాగి పోవఁగ
చక్కని గానధార చెవి
జారనివేళ పిపాస తీరునే?
లెక్కకు మీరు వ్యాఖ్య లవ
లీల ధ్వనించును, స్థాయి లేదు: నీ
చిక్కని గీత నీకొఱకె
చేతులు సాచెను వేణు వెత్తెదే! ౧౭

'మనసు నవ్యక్తగతిలోనఁ జొనుపు తలఁపు
కలుగునే పుత్రి! అది దుఃఖకరము నిజము
దేహధారివి వెత మున్ని తేల' వనుచు
విప్పి చెప్పిన నీమాట వీడ దెడఁద. ౧౮

సగుణనిర్గుణసంశయాస్పదవిచార
వాదభేదంపు చీకఁటి బాట లంటి
మూట గట్టెడి భ్రమలు నా కేటి కోయి?
మనసు నిన్నంటి విడక నెమ్మదినె గనును. ౧౯

వత్సలుడు

అగుదువో కావో యే పరమాత్మవైన,
చేయి చాచని నా కా విశేషమేల ?
మడుగునన్ దూకి పసరాల నడవిఁ ద్రిప్పి
కలఁత నొందని నీ నవ్వు గొలుపు వలపు. ౨౦

పండు వెన్నెల గనని పాపపు మనస్సు
ఝురవిరావము వినని శుష్కపు టెడంద
మధురమకరంద మెఱుఁగని శిథిలమలియు
ప్రేమగంధమ్ము నీ హృదిఁ బిల్చఁ గలదె ? ౨౧

భువనమోహన భూపాల పుత్రికుఁడవు;
'మండు టెండలఁ జెమటలు పిండు నపుడె
నవ్వరా గొల్ల !' అను బోధనమునకన్న
గొల్లగుంపున నీకేమి కోర్కెలయ్య ! ౨౨

నీదు త్యాగంబు నీ తృప్తి నీదు సమత
నీ మహత్తరబోధాప్రణీతజగతి
నొక్క పఱి గన, హృద్భిత్తి వ్రక్కలగుట
చోద్యమే రాధ కా యాత్మశుద్ధి కతన ! ౨౩

శృంఖలీభూత నీచ సంసృతిని నఱకి
పొంగి పొర్లుచు తనను గొంపోయె నెదియొ
తన్మయాపగ, ఆనంద ధామమునకు
జేరఁ గల్గెను పెఱ చింత చేర దచట ౨౪

స్వార్థమను పంక మెఱుఁగ దచ్ఛపు సరస్సు
నీదు జీవిత కథ కృష్ణ! నిజము సుమ్ము
కానిచో, పార్థసారథిగాడ వగుట
కర్మమే గెలుపెల్ల నీ కతన గలుగ." ౨౫

అనియె నిఁక బల్కలేడొ, కన్గొనలఁ జార్చె
మౌక్తికము లట్టు లానందమయజలమ్ము;
లర్ఘ్యమో పాద్యమో హృదయార్పితములు
భక్తిపూర్వకనైవేద్యఫలరసములొ. ౨౬

అది శుభావహ తేజోమయం బతీత
సుకృతపరిలబ్ధశాంతిభాసురము క్షణము
ఏ మన స్సేమి గడియింప నోమినదియొ,
ప్రబల మోదంబున నె వృద్ధ పలికె నిటుల. ౨౭

“ వనమాలీ! తరియించితిఁ గొంత యా
వంతైన లే దింక, జీ
వన యాత్రాఫల మబ్బె, సత్ప్రణయశో
భాలోకసేవాప్తి క
ల్గెను కానీ, వచియింపకుండుటకు నా
కే నిల్వనట్లుండె; మీ
రను మోదించిన నా కథఁ వినిచి కృ
ష్ణా! యంచు కఁ మోడ్చెదఁ.” ౨౮

“ తల్లి! సందేహమే వేలు తలఁపు వలదు
అడుగఁ దలఁచియు, నాయాస మగునో యనుచు,
మానితి” నటన్న వత్సలు మాట కలరి
స్వస్థయై యాపె మరల చెప్పందొడంగె. ౨౯

“ జరిగిన వెన్నో కాలములు
జన్మతలం బెడఁబాసి, నేటి కా
పరమపవిత్రసీమ కళఁ
బాయదు హృత్పుటపైన, నా మనో

 వత్సలుఁ

హారమగు సౌధభాగము వి
హారవనస్థలు లాటపట్టు లా
భరణములున్ జెలుల్ పసరుఁ
బట్టెడి బాల్యము నేమి చెప్పుదున్. 30

లేఁదమలపాకుతీవ శరీర మపుడు
పచ్చతంగేడుపూవన్నె బరగు మేన
మొగలిపువ్వులోని నునుపులు నెగడుచుండు
కనిన యువకుఁడు కన్నారఁ గనక పోఁడు. 3౧

ఒక సంధ్యాసమయాన భారతిని శు
ద్ధోపాసనన్ దన్పుత
న్నికటస్థంబగు దేవళంబునకు నే
నిష్ఠాత్మునై పోవు త్రో
వకు సామీప్యమునన్ వితర్దిపయి న
వ్యస్మేరబింబాస్యుఁడై
యకళంకంబగు యౌవనప్రభలలో
నాలోచనల్ సేయుచో 3౨

కనుఁగొంటిఁ మది నాహరించిన శుభాం
గస్ఫారలావణ్యు; నా
పని యేదో స్మృతి లే; ద వెన్నడును నా
భావంబు లూహింపనే
రని నవ్యావనులఁ దిరుంగును మహా
రంభంబుతో, నే యన
ర్ఘనిధిఁ ద్రవ్వి గ్రహింపనో; నిలచె నే
త్రజ్యోతు లేకాగ్రతఁ. 33

రెప్ప వాల్చక కనెడి నాయొప్పుఁ గనడు;
అప్రయత్నమ్ముగా జారె నపుడు నాదు
కరయుగమునుండి వెండిపళ్లెరము భువికి,
అటులె నిల్చితి: దిగ్గున నతఁడు వచ్చి 34

'బాలా! యీ యరసందె నేగె దెటు, మీ
వా రెట్లు నిన్నంపిరు
ద్వేలప్రార్థన లేమి కోరి సలుపఁ
దీక్షించి తిట్లంచుఁ దా

వత్సలుడు

నా లీలఁ భువిఁ బడ్డ వెత్తియిడి నా
యాస్యంబులో నాస్యమై
యాలోకించెనో లేదో ఒక్కత్రుటి 'పు
త్రా!' యన్న పిల్పందిరఁ ౩౫

తప్పని భారమై మధుర
తాపరిణాహపు ప్రేమముద్రి నా
నొవ్వఁగ నొక్కముద్దును మ
దుద్యతగండతలాన నద్ది యే
చొవ్వన నేగెనో, కనులఁ
జూచుటకైనను బాష్పపూరముల్
జిప్పిలి దృష్టి నడ్డినవి,
జేయఁగ నెయ్యది తోఁచ దత్తఱిఁ. ౩౬

ఆ మనోహరసుప్రసన్నామృతాంశు
కాంతులనె నింపె విశ్వంబు, కదలనేల ?
కడచి చననిమ్ము రయమున కాలరథము
మంజులంబైన ప్రేమవిమాన మబ్బె. ౩౭

పరుల కలభ్య మీ మధుర
భావవియత్తలయాన మేమొ, ఈ
తరుణము వీటిబుత్తునె, సు
ధామయుఁ డాతఁడు, తత్ప్రకార మే
పరమపవిత్రసీమల శు
భంబుగఁ దోఁచును సంతరించి యె
వ్వరు గనలేని నా హృదయ
భద్రగుహాంతరమందు దాచెదన్. ౩౮

అనుకొనినాను. ఆ పిదప
నైన విధానము గుర్తు లేదు. తె
ల్విని గొని కాంచనప్పటికి
వెల్గుల నల్దెస లావరించు భా
నుని బొడఁగంటి. మేడపయి
నూల్కొను పాన్పున జేరియుంటి. ప్ర
కక్కన శయనించి యుండె నను
గౌగిటిలోఁగొని తమ్ముఁ డా యెడన్. ౩౯

(౫-౨)

వత్సలుఁ

ఊహ కందదు జరిగిన దౌశ్క్యమైన,
మోతబరువాయె నెడఁద, ఝుమ్మ్మగని పలికి
బంభరం బొండు చెవిడండఁ బాసి చనియె,
నా నినాదమునం బాత్మ కందె నెదియొ. ౪౦

నాఁడు మొదలుగ మా యింట నాదు పెండ్లి
ముచ్చటలఁ దల్లిదండ్రులు మునిగి యుండ్రి.
పైకిఁ జెప్పను గాని నా వాంఛ వరుని
గనఁగ నుండెను నా మనఃకలితుఁ డగునొ. ౪౧

అంతయు సిద్ధమయ్యె, నిఁక
నైదు దినాలకు పెండ్లి-ఎప్పుడే
కాంతమునందు గోరెనొ మ
దంబిక యల్లుని గాంచ: నప్పుడే
మంతయొ పొద్దులేదు, దిగె
నల్లుఁడు-మెల్లఁగఁ జూచుచుంటి నా
కాంతుఁడు గాడు-కాంక్షలు వి
ఘాతము లయ్యె, నిఁకేమి యోగ్యమో. ౪౨

లోకవిజ్ఞాన మెఱుఁగని పోకడలను
వేషభాషణములు మున్నె వెల్లడించె
అతని నగలొత్తిచెప్పె ధనాఢ్యుఁ డనుచు
దాన మా వారి మోద ముద్దండ మయ్యె. ౪౩

* * * *

అపుడు నిశ్శబ్దశర్వరి విపులగగన
వదనమున నిల్చుకొన్నవి బాష్పవారి
కణములో లేక చెమటమొగ్గ లవి యగునొ
మినుకు మినుకని జారి పోవును తపించి. ౪౪

అమృతకిరణుఁడు రాడాయె ననెడి వగపొ,
వాని యెడఁబాటు నోర్వఁగా లేని వెతయొ;
అతని నచిరానఁ బొందఁగా నైన తలఁపు
లేవియును తోఁచి రాక వాపోవుటేమొ. ౪౫

వేగ రమ్మని నను బిల్చి యేగె భ్రమర
మపుడు, రజనీమతల్లి నా యండ యిపుడు;
సంశయంబేల, పిఱికిముచ్చట లవేల;
బ్రతుకుకడ దాఁక నాస్వామి వెతకికొందు. ౪౬

అది మొద లింత దాఁక విపు
లావరణంబున దీక్షఁ బూని, నా
కొదవిన వంతలకె మనసు
నుంచక గుర్విమ్మరుదాన: నేటికిఁ
మదిపయి నాటి బాల్యరుచి
మాయఁగలే దొక యింతయేని; నాఁ
డొదవిన నాథు మన్నన-అ
దొక్కటియే మననంబు నిత్యమున్. ౪౭

ఈ యుదంతము కలిగించు నెట్టి భ్రమలో!
మెచ్చి తల లూచినను, నోరుల్ మెచ్చుకున్న,
ఈ జరఠజీవయాత్ర నిర్వ్యాజ మమల
భావపరిపూర్ణ మగుటఁ బావనము నిజము. ౪౮

తలఁపు కెక్కిన వా డధిదైవ మనుచు
అతని కైనట్టి తను విది హవ్య మనుచు
జరుపఁబడినట్టి ప్రేమయజ్ఞమున కిపుడు
సలుపు పూర్ణాహుతికి నీవె సాక్షి కృష్ణ!" ౪౯

అని చేదోయిని మోడ్చి కన్నుఁగవ మూ
యఁగ దోఁచె నా వృద్ధ జీ
వన కావ్యంబు సమాప్తిఁ జేయునటు, లా
పై వారిలె శయ్యాస్థలిన్;
వనటం బొందిరి వత్సలాదు లపు డ
స్నఁగ జాలునే; మూర్ఛఁడై
నను కన్నీళుల దోయిళుల్ విడుచు న
న్నా! కాంచి యా దృశ్యమున్. ౫౦

చతుర్థ

"ఇఁక నెందాఁక తమఃప్రభంగముల న
ట్టిట్టూగి జీవాఃబువున్
బెకలింపించెదు భీతిచేత, నిఖిలో
ర్వీహాసలీలామహా
త్త్రోక పర్యాయము గాంచు మోయి! విడవే
మో గుండెసంకిళ్ళు, చే
తికి నందిచ్చుము చేయి" యంచు రవి ప్రా
గ్దిక్కెక్కి చే సాచుచో, ౧

“ తరువల్ల్యాదుల కాలవాలముల నీ
ర్ద్రావింప నుప్పొంగుచున్
పరుగుల్ దీసెడి పిల్లకాలువలతో
పాటేగ వీల్గాక తే
ప్పరలాడున్ దిలకింతువే! దరులఁ గు
ప్పల్ గుప్పలై పచ్చికల్
తరుణీ!” యన్న, నపాంగ ముత్తరముగా
దర్శించు చాత్మప్రియున్, ౨

ఒక ప్రియాంపు టొయ్యారి కాల్గొలుసు లే
మో కొంత నొప్పింపఁ, దే
పకుఁ జేనొత్తెడి వేళ గల్లు మను ని
క్వాణంబు ముంజేతియం
దొక పిల్లెప్పి, యటకేగు చూపులకు నో
రూరించి, యుత్కంఠఁ బెం
చక పోనీయని పైఁడిగాజులను మిం
చన్ జూచు చేజాయలో, 3

వత్సలుడు

నిగ్గులు చూచుకొంచు నొక
నీ టలవా టయినట్లు లోరమో
మొగ్గి తనంత లో ముఱియ;
నూహ గ్రహించిన వన్నె కాదు "బల్
సిగ్గుల మొగ్గవా! నగవు
చిందఁగ నీయవు? చూడు మున్న దీ
ప్రగ్గకు నిమ్మపం డొకటి
వన్నె పసం దనుదేని దాకెదన్." ౮

అని కేలాతఁ డిడన్ బుజాన, జెలి య
త్యంతంబు కోపేక్షణం
బున నేనో గనఁబోయి, వాని నగు మో
మున్ జూచి తానే మునిం
గెను హాసాబ్ధి; నొకింత సేపటికి నేన్
గ్రీఁగన్ను సారించి "వం
గిన తాంబూలిపయి న్నగస్త్యకుసుమా
ఖేటంబు లే సొంపులా!" ౯

అనెడి మానవతీర్మ జెలుఁ డనునయించె
ననువు చనవును మున్పిరిఁ గొనిన మాడ్కి;
కలసి విహరింతు రిర్వు రేకముగ నపుడు
వివిధఫలపుష్పభరవనవీథులందు.

ఒకట తెల్లని జాజు లొలయు పందిలి నెక్కి
ఒక రందికొనుచు నింకొకరు కోతు
రొకట వంగిన రెమ్మ కూగు మంకెనపూల
నేను నేనని ముందు కేగి కోతు
రొకట గన్పడదు చంపకము వాసనఁ బట్టి
ఒకరి కచ్చెరువుగా నొకరు కోతు
రొకట తీయని మావి కొరగి నేలను రాయు
పండ్ల కేగఁబడి నిర్వాకమె కోతు
రొకట విచ్చిన దానిమ్మ లాడిసి కోతు
రొకట వసియించి సరిఁజూతు రొక్కటొకటి
'నేను కోసిన దిది' 'ఎందు కైన దార'
'దండ నే గుచ్చుతునా?' 'కాదు, తాళు' మనుచు.

హృదయమ్ముల్ మిళితమ్ములై వయసు వ
ర్తింపుల్ సుయుక్తమ్ములై
వదలింపున్ జొరసీని బంధమున ని
ర్బంధమ్ము స్వాతంత్ర్యమో
మొదలే చిక్కు దగోచరం బొరుల కా
పొందింపులో సూత్రి, మె
న్ని ఊసల్ జోడుగ సంచరింతు రవి మె
న్నే నెయ్యపుం దీవులే. ౮

ఆ చెలువంపు చెల్మిఁ దోల
కాడెడు జంట చెలుల్ వనస్థలిన్
జూచుచుఁ బోయి చేరి రొక
చోటు, నటన్ దెలిజాలగద్దె పైఁ
బూచిన పారిజాతకము
పోసిన పూవుల నింపుగొన్నదై
వేచియె యుండనోవు నుప
విష్టులఁ జేసికొనంగ నిర్వురన్. ౯

పొడుపుమల తల నున్న లేఁబ్రొద్దుసెల నొ
లుకు పసిడివెల్లువెల్లువలోన దేలి
కులుకు పూవుల తెప్పనా నొలయు గద్దె
నధివసించిరి బాల్యవిహారలీల. ౧౦

తోఁటలో తిరుగుచు నేరి త్రుంచుకొన్న
క్రొన్ననలు పండ్లు బోసి రిర్వురకు నడుమఁ
తీరు తీరగు పూలతో దీర్చి దండ
గుచ్చి చెలి కోరు నల రిచ్చు గూర్మిచెలుఁడు. ౧౧

"వినగాఁ గోరుదు నా మనఃప్రణయదే
వీ! యెట్టు లిన్నాళ్లు జీ
వనకాలంబును నొంటి నెట్టితివి? దు
ర్వారోగ్రఖేదాగ్నిఁ గ్రా
గిన నా యాత్మకు నీదు చల్లని విలో
కింపుల్ పునఃప్రాప్తమౌ
క్షణ మేనాఁ డని చూచి చేసిన ప్రతీ
క్షల్ వ్రాయ నుద్గ్రంథమౌ." ౧౨

అనఁగఁ జేనున్న పని నించుకంత నాపి
అంతలో నీరు నిండిన అక్షియుగళి
నట్టె పైకెత్తి బొటబొట నశ్రు లొలుక
మోము వాలిచి మరి గ్రుచ్చఁబోయె యువతి. ౧౩

అంత నాయమచేదోయి నతఁడు తనదు
వామహస్తాన గ్రహియించి వ్రాలి యున్న
మోము గుడిచేతఁ బై కెత్తి "ముగుద వైతి
వౌర!" యని బొటవ్రేలఁ గన్నీరు దుడిచె. ౧౪

పాటుఁ దప్పించి కాపాడు ప్రాపు కలుగ
కందు భయ మందు నే: ధైర్య మంది సుదతి
"నాదు హృదయాంతరిక శూన్యప్రపంచ
మున సరాగము నింపి నీ చనుట మొదలు. ౧౫

ఏమో గాని మనఃకురంగము సతం
బీక్షించు లోకాటవీ
సామాన్యప్రతిసరేణువందయిన గాం
తాసిద్ధి నూహించి, అం

దే మాహాత్మ్యమొ నీ స్వరూపగత మే
దేఁ జిహ్వామున్ జూతు, బా
ధామాధ్వీకము తత్ఫలం, బదియె పా్రి
ప్తంబంచు సేవింపనే. ౧౬

లోలోనన్ బ్రవహించు పే్రిమజలక
ల్లోలాల తబ్బిబ్బులో
వేళాకోళము నొంది హృన్నళిని యే
వీరాంశ త్రోఁడైన రా
గాలాపంబులు నవ్వు నాట్యములు సౌ
హార్దంపు సంభారమా
లీలన్ జూపఁ గృతజ్ఞతన్ దలఁచె నా
లీలాత్మ కాఠిన్యమున్, ౧౭

నైరాశ్యం బిగురెత్తి దూఱ మనసై
నన్ వేగ స్వీయాపరా
ధోరస్తాి్రణము జించి చీల్చి తనలో
నుత్తంభితంబైన చిం

తా రాజ్యంపు సువర్ణపీఠమున సం
దర్శించి మన్నించు మో
యీ రాజన్య యటంచు పెక్కు వగచినన్
హేయంబె మాటాడు లేఁ. ౧౮

బహిరంతరంగవలయితవస్తువితతిఁ
బ్రతినదించిన బింబసంభాషణముల
తోడ గమియించి తీ నాళ్ళ, త్రోవ వెంట
భావమే దారి బత్తెమై పరగె నోయి! ౧౯

ఈ యెడఁ బాటుపాట విన
నీగుచు వేపుకతిన్న బంధుతాఽఽ
నాయముఁ దప్పఁకొన్న, నొక
నాఁడును వీడక ప్రాణమైన నా
కీయఁగ శంక నొందని సు
హృద్వతి నే గతి మాయఁబుచ్చి దో
షాయుతమైన నీచజని
నందు దనశ్వరశర్మ మబ్బినన్. ౨౦

ఎడఁద సడల్చి కేల్ జొనిపి
యీవి బయల్ పడఁ దీసి చాటుగా
నిడి 'పదిలంబు సుమ్మ'నఁగ
'నెంతటి భాగ్య' నటంచు గర్వమున్
బడి గయికొన్న దీ వలపు;
వాసెన విప్పి పవిత్రమారుతం
బెడలఁగఁ జేసి ద్రోహము న
యించిన శృంఖలఁ జిక్కిపోదు నే! ౨౧

కడలన్ జూపక కూడలిన్ మెలుచు మా
ర్గద్వంద్వమం దే దెసన్
నడకన్ బత్తు నటన్న సంశయగుహా
న్ధగ్రంధిలోఁ జిక్కి రా
పడు చిత్తంబను స్యందనంబుఁ గదలిం
పన్ శక్తమా యూహ లా
గెడు వేగంబున బల్కలేక చెలి కేల్
గీలింపులో వచ్చితిన్. ౨౨

వత్సలుఁడ

ప్రాభాతప్రభ నెత్తుకొన్నతటి హ్రా
దాగ్రింబులో స్వాగతం
బాభాసించెను బర్ణశాల; విజయం
బాసించితిన్, గాని నీ
శోభాంకూరము లేడ డాగెనొ? సరే-
చూపట్ట నేలా వృథా
భీభత్సాస్పదమైన జిత్తరువు వి
ద్వేషంపు బీజంబుగా? ౨౩

అగు గాకే మది రాధికాప్రతిమ? నా
యాకారసామ్యంబు చ
క్కగఁ గన్పట్టు నటంచు భేదమతివై
కాపట్యమే నా మనో
జగతిన్ నిండిన వస్తు వన్న తలఁపుల్
సంధించి సంభాషణం
బెగఁబోసెన్ గద మా ప్రభాత! తలమే
నెత్తంగ సిగ్గొందితిన్. ౨౪

ఇంతైనన్ మన స్వాప్న దస్మదుభయా
భీప్సావిటంకాన నే
కాంతాధిక్యత నూని ద్వార మిసుమం
తైనన్ స్పృశింపంగ; నా
నెంతో వేదన, యౌను గాక! లయ మ
య్యెన్ దృష్టియున్ బుద్ధి చి
త్రాంతఃప్రాభవమందుఁ, దద్గతవిశు
ద్ధాత్మావబోధంబులన్. ౨౭

తడిసి ముద్దయి వేదనాధార లెన్నొ
క్రుమ్మరించిన నా మనఃకుసుమ మపుడు
తీర గనుపట్టు మానినీదివ్యహృదయ
పుటపు పొర్లికలందుల మునిగి విరిసె. ౨౮

మా పరస్పరమైత్రి తన్మయముగాగ
నంక మొసగిన కుటి విడనాడి మరల
సమధికప్రేమవిశ్వాసశాఖ లెక్కి
వచ్చి నిను జేరు తలఁపు లబ్రముగ నొలయ, ౨౯

వని నికుంజము జేరఁబోయినది మొదలు
మరల నిను గను దాఁక మా మనసు లెట్టి
వ్యాపృతులఁ బూనెనో చెప్పవలె నదేల ?
దండ నా వంతు, పటమది దాని వంతు." ౨౮

అనుచు నింకేమొ వచియింప నాసపడుచుఁ
దడయును సుశీల, వత్సలుఁ డెడఁదలోన
భద్రపఱచిన బృందాధివాసుఁ గనెనొ
పైకొనిన చిత్తవిభ్రాంతిఁ బలికె నిటుల. ౨౯

" చూపులు పావనమ్ములయి
చూడఁగ నోచె నిరత్యయమ్ము బృం
దాపతిదివ్యరూపము సు
ధామధువాణి ! ఎడంద యంత్రమై
గోపకిశోరుఁ జూపు నెడఁ
గోరినవేళ ననుగ్రహించి, ఈ
పాపపు లోక మేడనొ న
భఃపృథివీస్థలులందు నాతఁడే. 30

తీరుపు సేయువేళ యువ
తీమతి పోయిన పోబడుల్ బహి
ష్క్రమ సంటి యుండి నియ
తిఁ మది నిల్పి గ్రహించినావె ? శృం
గారపు టూహాలందు సవి
కారులు త్రొక్కరు నిర్మలాధ్వ, మొ
ప్పారుదు రా పథాన నిర
పాయముగాఁ బ్రణయర్షు లెల్లరున్." 38

" లేదోయీ ! మన సుంచ లేదు. పెలితో
ర్కెం జేరనీ దాత్మ భా
వోదాత్తంబయి : పూవు పూవును సుహృ
ద్వ్యక్తిన్ బ్రసంగించు చే
దో దైవాజ్ఞన బ్రశ్నసంతతికిఁ బ్ర
త్యుద్గీతముల్ పాడుచున్
బూదండన్ రచియించువేళఁ దలఁ పే
మో మించలే దంతకున్. 39

కాని, బుధపర్ిపంచపరి
కల్పితకోవిదపట్టభద్రుఁడా !
వే నిగళంబు లున్న, వెను
వేయఁగనీక, పదంబు ముందుకే
పూని క్రమింపఁజేయు బల
పూరము నిచ్చు పదార్థ మెద్దియో
కానఁగరాదు; గోచరము
కాదొకో నీ కయినన్ వచింతువా ?" 33

"ఆకృతియె లేని భావనావ్యక్తగుణము
గుణిని విడి కానఁబడ దొంటి కోవిదునకు
సైత మో బాల్యచాపలేచ్ఛానువర్తి
నీ ! మనస్విని ! కనుము సందియము విడఁగ. 34

ఈ జపాసుమవర్ణ మెంతే జిహీర్షఁ
గొలుపు, నీ వుంచుకొనుము కోమలము సుమము,
వలయుచో నీకె పరిమళములు రజంబు,
వన్నె నీయుము, మఱువ నీ పున్నె మతివ ! 35

మధుకణమునుండి మాధురీమహిమఁ దీయ
విమలనిర్ఝరినుండి రావమును దీయ
శీతలజ్యోత్స్నఁగల చల్వ సేకరింప
విఫలులే మైరో తెలుప రా విధిని నెవరు. 3౬

ఊర్ధ్వదృష్టుల మెలిఁగొని యుటజములకుఁ
బ్రాకి పోయెడి లతల కే బలము కలదు?
ఉన్నయటు లుండి రవిఁ బొడఁ గన్న కమల
మట్టె విరియుట కేపుట్టి యావహిల్లు? 3౭

ఇది నిగూఢము దృష్టి కందదు లతాంగి!
ఇట్టి సంబంధముం దెవ రెంత యెంత!
పొలుగొని పెంచుకొందు రా పరిమితులకు
వారలే సాక్షు; లిఁక ఫల మేరి కెటులొ? 3౮

తెలియకయే మనస్సు సమ
ధిష్ఠితమై యొకచోట వీడి రా
వలవదు గాఢమైత్రి గల
ప్రక్రియతో; అట నేమి రక్తి సాం

పులు దులకించునో యడుగఁ
బోరు సుతీక్ష్ణులు దేవి! ఆ స్థితిం
దలఁచుము దివ్యమానవమ
నశ్వరప్రణయాంకురబీజమట్టులన్. ౩౯

ఆవల ప్రేమబీజమున
కార్ద్రహృదంతర మిచ్చు వ్యక్తియే
కావలె గాని, అంకురము
కాండముఁ బెంచి యభేద్యమై జగ
జ్జీవనకూపమం దమృత
శీకరజాలము నింపి స్వర్గ ఫాం
ఫావిగమంబు గూర్పఁ గల
శక్తిని బొందు ట దొక్క లెక్కయే. ౪౦

కల దిం దొక్క రహస్య మా చెలుల కో
కళ్యాణి! ప్రేమాంకుర
మ్ము లవమ్మునియు వాడిపోక త్రుటులై
పో, బెంపుఁ జూపించు రీ

తుల పాలించిన నే సుధల్ గురియు; లే
దో, కాలకూటంపు ధా
రల ముంచెత్తును. కాన, పాలకులు కూ
ర్కన్ రాదు ఈ వృత్తిలో. ౪౧

అకలుషమైన మైత్రి హృద
యాంతర భావ రహస్య వీచికా
నికరములో విలీనమయి
నిండునయేని వియోగ యోగదై
వికపరిణామ భేదపు వి
వేకముతోఁ బనియేల? భావ మో
డికలయి చేరనట్టిది గ
డింపఁగఁ జో టొకటేని చిక్కునే. ౪౨

అపుడే తుచ్ఛసుఖాలకై తలఁపు లా
యాసించుటల్ మాను; ని
క్కపు టేకాగ్రతతోడ ప్రత్యణువులోఁ
గన్పట్టు సౌందర్య రే

ఖపయిఙ్ స్నేహసుమంబు లుంచుచు సుదీ
ఘోదతుతఙ్ మాఁగుపా
టు పరిభ్రష్టము కాఁ, దపఃప్రబలవృ
ష్టుల్ గూర్తుమా-భాగ్యమే." ౪౩

అని యతఁడు పల్క, జిజ్ఞాస యలరు దృష్టు
లార్ద్రశోభలఁ జెలునిపై యందపఱచి
నిశితవిజ్ఞానరోచిరుస్మిలనములు
పరఁగఁ జిరుకెంపునోట నా పడఁతి యడిగె. ౪౪.

" మోహనమైన రూపుఁ గని
మోహనుఁడా! సుఖపూర్తి నందఁగా
నీహ వహించుటే ఖలమయేని,
వశంగత మద్ది యయ్యు, సం
దేహము లేదు, ప్రేమ విష
దీర్ఘిక. కాలిడరాదు. కాని, యీ
చేహముల తీర్పు లేవి! జల
ధిఙ్ జలవాహిని చేరకున్నదే? ౪౫

పోద మపాంపతిక్ దటిని
పొందెడి చోటు పవిత్ర మందు రం
దే దరిసింప నౌను బహు
తీవ్రితపస్కుల, వారితోడ సం
భేదములోన తానములఁ
బెల్లుగ నాడి, గ్రహింప నైన స
మ్మోదము నే పథాన దలఁ
పుల్ బసివట్టునా చూచి వత్తమా?" ౪౬

"విషయసుఖభోగములఁ బ్రేమ పెరుగ లేక
తఱుగునను కొందు, రక్తియు విరుగు నేమొ,
వేదనాలాపమాధురుల్ వెనుకఁ బడిన
వలపు విషమయమన సరిపడదె విదుషి! ౪౭

వివిధసుందరవస్తుసంపృక్తమైన
చిత్రశాల ప్రపంచ మోసీ శుభాంగి!
అటఁ బ్రకాశించు మూర్తుల నగ్రగణ్య
మైన దనుటకు సందేహమా నరాత్మ? ౪౮

ప్రేమధారాస్రవంతిసి పెంచి పెంచి
భోగకాలుష్యవిరహితోద్వేగఫణితి
నారి పోని విషాదవిస్ఫారశిఖల
వెలుఁగుఁ జూపిన వృద్ధ కంజలుల నిడవె! ౪౯

జంతుకాంతో విముక్త విజ్ఞానమయము
ప్రేమమని కాదె చాటి చెప్పినది రాధ!
ఆ ప్రవాసము సహవాస మకలుషాధ్వ
బోధకము లని తల వాల్చి మ్రొక్కవేమొ? ౫౦

ఉన్న దనంత మీ ప్రణయ
మో సతి! కాని, అదేమి? లేడియే-
చిన్నవి మల్లెచెండ్లు పసి
చేతుల జారెడు రీతి నుండలై
క్రొన్నురుగుల్ బడంగఁ జెవి
కోలలజంట నిగిచ్చి, పర్వులన్
మన్నుల మిన్ను కెత్తును; మ
నన్ గనుఁగొన్నదొ లేదొ యింతకున్" ౫౧

పంచమ

" అల్లిన దన్ని వైపుల క
హార్పతి దొంగతనాన నైన రా౹
జెల్ల దటన్న దీక్షయొ, వి
చిత్రపు టాకుల పూలకోకతో
నెల్ల శరీరముగా ముసుగు
లెత్తిన, దెంతటి జాగరూక ఆ
వల్లి లవంగి !—మీాటును వి
పంచికనా ? అది నేర్చె నెన్నడో ! ౧

(౭౮)

వత్సలుడు

కా దది వల్లకీరవము,
కావలె కోవెలకొమ్మగొంతు, ఆ
నాదము గూడ కా దది, వి
నందగు నచ్చపు తేటమాట, లీ
వాదము లేల? కొంత నిలఁ
బడ్డపయిన్ అదె తెల్లమా" నటం
చాదటఁగొన్న చేయితుద
నల్లన దువ్వుచు లేటి నొక్కఁడున్ ౨

ఒక పువుదీవటింటి కెడ
నున్న రసాలపు నీడ నిల్చి, తే
పకు వినవచ్చు పల్కుల ప్ర
భావము కన్బొమ లెత్తి, యెద్దియో
పరికటితమైన బాధ్యత వి
పర్యయ మొందినరీతి, యింత వా
ల్చక కనురెప్పలన్, విను బ
రాకు రవంతయు లేక నిట్టులన్. 3

" ఈ విపుల, ఈ వియత్తలి, ఈ మరుత్తు
ఈ విభిన్నాభ్రజలనిధు, లీ యనంత
కాంతివిజ్యోతు, లే నాటి కల్పనములు ?
నిత్యనవ్యోత్సవమె వీని సత్యమేమొ ! ౪

శిథిలమై దిబ్బలెత్తిన చిత్రచిత్ర
పూర్వభూపాలశృంగారపురములందు
పుడమి పులకాంకురములెత్తి పూచి నవ్వ
మంచుపన్నీరు జిల్కి హసించు శశియు. ౫

చంక నిడుకొన్న యిల్లాలి చంటిబిడ్డ
నొడిసి యెగనెత్తి నక్కల కొప్పఁజెప్పి
సంతసించు ప్రభంజను చర్య లెవ్వి
ప్రతిఘటించు బ్రహ్మణ్యుండు బయలుపడడు. ౬

పంటపొలముల బంగారుపైరులోన
జీవముల దాచి పవళించు సీమ నల్లె
మ్రింగి కూర్చుండి కదలక మెదలకున్న
కడలిచెద్దయముఁ గాదన్న గండఁ డేడి ? ౭

హేతుస్పర్శ నెఱుంగదో ప్రకృతిమా
హిమ్యప్రపంచంబు! వ్యా
ఘాతక్రూర వినాశ మొక్క, టొకటన్
గళ్యాణవైవశ్యసం
ఖ్యాతప్రాభవ, మున్నతిన్ బరపి దుః
ఖాహ్లాదవారాన్నిధుల్
లోతే చూపక ముంచ జీవతతి, నా
లోకించియే త్రుళ్లునా! ౮

ఒకఁడు నా మాత యిది యను బ్రకృతిఁజూచి
ఒకఁడు నా మృత్యు విది యను బ్రకృతిఁజూచి
ఒకఁడు నా కాంత యిది యను బ్రకృతిఁజూచి
ఒకఁ డిదియు నే నొకటి యను బ్రకృతిఁజూచి ౯

విరమొగ్గ దూరి తావివెడు తేనెలకు మత్తు
గొను తుమ్మెదకు నిత్యకుసుమగీతి
పగతు కుత్తుకఁ గోయఁ బ్రబలి నెత్తురు లొలుకఁ
బోరు యోధకు నిత్యవీరగీతి

అణు వణువునను స్నేహజ్యోతులను నిల్పి
మురియు మూర్తికి నిత్యమోదగీతి
కడలేని కన్నీటి కడవపోతలఁ బోసి
దొరలు జీవికి నిత్యదుఃఖగీతి
గీతియే లేక జీవనహేతిధార
మొక్కవోవును, బ్రతుకుపూమొగ్గ విచ్చు
టెఱుఁగకయె వాడి లోలోన నిగిరిపోవఁ
బరిమళము, తీవెపై మొల్చి ప్రతిభ యేడ? ౧౦

మెత్తని లేతపచ్చికల
మేపున జేపిన నిండు టూధముల్
దత్తర మొంది నోటి కిడఁ
దారిన గోవును జేరనీక యె
ల్గెత్తుచు 'అంబ! అంబ!' యని
యేడ్చి వనారిలు వత్సపైఁ గృపా
యత్తత వద్దు-విప్పకుము-
ఆవు నదింపదె ప్రేమగీతికల్. ౧౧

మేఘుఁడు రాయబారి, ధుని-
మేదిని-యాతని పేరటాండ్రు, వ
ర్షాఘవినిస్స్రుతుల్ రతు, ల
యా రె! వియోగదురాపయాతనా
మోఘపరంపరల్ గవియ
మోహితుఁడై ప్రకృతిన్ స్వకీయకా
ర్యాఘముఁ జేయఁ బల్కిన వి
యచ్చరగీతికి మృత్యు వున్నదే! ౧౨

'పోటుమగంటిమిన్ బరుల
మూఁకలఁ జీలిచి చెండులాడు కే
పాటిది నాదు ధైర్యమున,
పౌరుషలక్ష్మి విహారలీలలన్
బాటుగఁ గౌఁగిలించి యెడఁ
బాయదు నన్ను' నటన్న యోధుఁడై
ప్పాటున బోరునో! తనువుఁ
బాసియు విన్నడె వీరగీతికన్. ౧౩

బోధకుల కేమి ! వేదనాసాధనమున
నలవడెడి గీతు లివి, స్థాయి కలిగెనేని
ఒకటి యననేల, సర్వగీతికల నెత్తి
ఆలపింపఁగ వచ్చు లోకాలు మెచ్చ. ౧౬

ఇటు లెన్నే నమృతస్రవంతికలు మొ
ల్కెత్తఁ జనిస్థానమై
స్ఫుటపుష్పాంబిక యాచుఁ జేరి మధురా
మోదంబు నందింపఁ బీ
ల్చుట కెవ్వానికి నాస లే, దతనికై
శోకించునో ! 'గర్భసం
పుటి భేదించిన మూఢ !' యంచుఁ బ్రకృతి
వ్యూఢాంగి మాతృవ్యథః" ౧౭

నాల్గు వైపుల బహుళసుందరచిరత్న
రత్నఖచితము దివ్యాభరణము వ్రేళ్లఁ
ద్రిప్పి చూపఁగఁ దేపకు తేప కొక్క
తళుకు మిరుమిట్లు గొలుపు విధానఁ దనదు
తలఁపు విభ్రాంతి గొల్పు పల్కులను వినుచు. ౧౮

చివురు టూమెలలోన జిరునవ్వులఁ బూవు
లూగాడు మధురిమ మొక్కసారి
నడిమింటఁ దరణి బాణముల నల్గడలకు
నెక్కుఁబెట్టెడి భీష్మ మొక్కసారి
తెలివెన్నెలల సుధల్ జిలుకు చంద్రుని శీత
లోర్ములఁగల శాంత మొక్కసారి
సెలయేటి దరిఁ బండ్ల వెలయు మావి మెడారి
నోల్కించు కారుణ్య మొక్కసారి
తరుణముఖసీమఁ దరగలు తరగలట్లు
హృదయభావలతాంత సంపదలు వెలికి
వెడలి చెవిఁజేరు పాటల వియ్యమొంది
చెలఁగి తోలఁగిన దెలియక మెలఁగు నతఁడు. ౧౭

ఎఱుఁగ డతండు చేవిడిచి
యేగిన లేడి కడిందిసేత, ల
చ్చెరువుగ తీవెటింటి కది
చేరి, కదల్చును, నోట లాగు, సం

బరమున నాకులఁ మెసవు,
ప్రక్కల కూపుచు మోవి దూర్చు; నీ
పరుసన కర్ధముఁ గనఁ బ్రి
భాత బయల్ పడి చూచుచున్నదఁ. ౧౮

పాట లోనఁగిన వడిఁగొని భావ మేగి
యేగి మఱి యొక్క వడికయి యెదురుచూడ,
వీను లందీక కండ్లకు విన్నవించె,
కనులు చూపుల నంప, కాంత నవి బలసె. ౧౯

అబల నొలసిన చూపుల నవల కనిపి
లేడి సేతలలో మంచిలేమి కడలి
వడి వడిగఁ బోవు నాతఁ, డే మిడునో శిక్ష!
లేడి నా లేడికన్నులలేమ గొనియె. ౨౦

“ చెఱఁగుఁ గప్పెద వీ లేడిసేతలందు
ప్రీతియే తోఁచెనా-స్నేహగీతి యగును.
బ్రతుకువీణియ యే పాట బాడకుండు
త్రుటులె కనరావు. నీ దృష్టి కెటులో లలన!” ౨౧

వత్సలుడు

అనెడి వత్సలుపై మందహాసరుచులఁ
జిలికి లలితాంగి "సుకుమార! తెలుపఁగలనె
త్వాదృశుల సన్నిధి" నటన్న "దప్పు లేదు
తలఁపుఁ దెలుపఁగ శంకిల వలవ"దనఁగ. ౨౨

" ఎత్తిన గీతికల గళల
నెన్నిటిఁ జేర్చిన రక్తి గట్టు, గొం
తెత్తిన పే రదేమి విన
నీగిన శ్రోతల నూపకున్న; నే
మెత్తును లేని గీతిక ల
యించుట మేలు హృదంతరంబునం,
దెత్తిన నేగు కుత్తుక మ
హిం బడఁ గోరద దెట్టు లేగినన్. ౨౩

మలుపు లెన్నేఁగిన కంత మే మార్గమందు
పయనమయ్యును తప్పత్రోవలకుఁ బోదు.
కలసి వచ్చిన బాటలఁ గలపికొనును
బాట లేకున్న నొక క్రొత్త బాట సేయు. ౨౪

కల దొక వింతముచ్చట స
ఖా! అది యెంత నిజమ్మొ తేల్చఁగా
వలెనని కోర్కె. చేరువయె
బాటపయిన్ వచియింతు నా తలం
పుల" నను నాతితో "అటులె
పోవుద" మన్న నతండు వెన్కఁగా-
నెలఁత పథమ్ముఁ దీయఁ-బయ
నింతురు తోటను దాటి యిర్వురున్. ౨౫

నాలుగు బారలే నడచి
నా, రవు డింతి (పయంటలోన నే
మూలన దాచె నే క్షణమొ)
ముద్దులు గుల్కు పటం బొకండు కెం
గేలున వెల్వరించి పరి
కించి సఖున్ గని చేతి కిచ్చి "ఈ
వేలుపుమానిసిన్ వయసు
వీడిన బాయ పవేటి చిహ్నముల్ ? ౨౬

మొలచి మొలవని నూగుమీసల పసందు
చిరునగవుమోవి మెరుగారు చెక్కిళులను
గల్గు నీతఁడు ఈనాఁడు కంటఁబడును
పండువయసున, గుర్తింపవలయు నెటులు" ౨౭

అనిన లలితాంగి ప్రశ్నల కతఁడు తిరిగి
ఉత్తరం బీఁదలంచుచు చిత్తరువును
గలయఁ జూచును మనసు నేకముగ నుంచి.
కడకు నే యంశములఁ దృష్టిఁ గనెనొ పలికె. ౨౮

"పొలతి ! యిటు చూడు మెడమ కన్బొమకుపైన
కల దొకటి మచ్చ, ఫాలభాగమున నదియు:
తెలియవచ్చును కళ లెన్ని తొలఁగి యున్న.
నాసతుదివంపు మరొక చిహ్నము లతాంగి ! ౨౯

కాని, మఱియొక్క మాట, యే కాలమందు
వ్రాయఁబడినదొ క్రొత్త పోఁబడులు లేవు;
ప్రాణ మొకయెత్తుగా భద్రపరుపఁ బడిన
ప్రాత దని మాత్ర మూహింతు, నీతఁ డెవరు ?" 30

" ఓ కృపావారిధీ! నిన్న నీ కుటీర
తలిని 'జననీ' యటంటి వాదరముఁ జూపి
యే వియోగిని, నా వృద్ధ యిడెను దీని
నీ ప్రభాతాన మీ రటు లేగ వనికి. ౩౧

ఇచ్చి కర మంటి 'పుత్రికా! యెన్నడైన
గానఁబడినంత నిట్టి మార్గమ్ము వాడు,
నా కథాలేశమును జెప్పి వ్యాకులాశ్రుఁ
డైన, నొక బిందువున దీసి నద్దు' మనియె. ౩౨

* * * * ”

మాటలసందడికి నడక
మానరు. మేఘము లావరించి స
య్యాటలఁ బర్వులెత్తును వి
యత్తలి. భానుఁడు కానరాడు. కో
రాటల నాడ వెండవడ
లారుచు గాడుపు; లార్ద్రివేళ; ఆ
రాటము లేవి లేవు. జన
రావము లే వినవచ్చె నంతలో. ౩౩

పుర మది చిన్నదే యయిన
భోగము భాగ్యము పెంపుఁగన్న సుం
దరసదనాళి సాధుజన
తామృదుభాషణలోలమై నిరం
తరకలనాదబంభరవి
తానపరీతసరోజపూగసం
భరితసరస్సు కీడగును.
ప్రాగ్దిశ నా పురి కాస్య మట్టులన్ 38

కల దొక మేడ. గోడలు మొ
గంబును జూపు మెరుంగుటద్దమ
ట్లోలయును పాలగచ్చుపని
యొప్పిదమం; దట ముందు రెండు మూ
లలఁ గల గోపురంబులు ని
లంబడు గోటకు బుర్జులట్టు, లిం
పులు గులికించు పూఁబరపు
బోదెల మధ్యఁగ బాట మేడకున్. 39

హర్మ్యపరివర్తి పుష్పితోద్యానపరిధిఁ
గలుగు సింగంపువాకిలికడకుఁ జేరి
ననలబాటను గడచి మంటపము దాటి
మెట్లపై కెక్కి దర్వారా మెలఁత యపుడు, ౩౬

" ముదిమి నొడల్ బసం దుడిగె,
మోదము లేని విచారవీచికల్
గదపిన చిత్త మా గగన
కాలపయోదతరంగవీథులన్
బెదరుచుఁ బోవ, నొంటిగఁ ద
పించుచుఁ గన్నుల నీరు నింపి,-నే
డిది యగు నేమొ?-చూచు; నిటు
లెన్నడుఁ జూడగ నైతి నక్కటా! ౩౭

ఎంద ఱేగిరి? యిక్కటు లెన్ని వచ్చె?
నొక్క నాఁడైన గన్నీటి నోడ్చఁ బోఁడు.
అతులగాఢానుతాపబాధాకరమ్ము
హేతు వది యేమొ? అడుగ కే నెట్టు లుందు?" ౩౮

(F-౨) వత్సలుడు

అని పదముల్ గదల్పఁ జను
నంగనతో నతఁ "డాగు మింతి! ఇ
య్యనఘునికిన్ బటంబుపయి
నాతనికిన్ గల తారతమ్యముల్
గన నగుఁ గోర్కె" యన్న, నొన
గన్ సతి చిత్రము, నాతఁ డంది, కాం
చు నిటు నటుల్; తలోదరియు
శోకవిపాటితుఁ డున్న పీఠికిన్ ౩౯

చని "జనకా!" యనన్-గనుల
జారెడి యశ్రుల నద్దికొంచు "నా
జననిరో! ఇంత జాగయిన
సాధ్యమె నాకిట నిల్వ నన్న, "నో
జనక! యి దేమి, కన్నుఁగవ
జార్చితి వెన్నడు లేని నీడు? నే
వినవలె హేతు వేదో? తగు
వీలున నే వగ పాపఁ జాలనే!" ౪౦

“ నా కడుపు మేలిపంట ! చిన్నారితల్లి !”
అనుచుఁ గౌఁగింటఁ జేరిచి “జనని ! తనువుఁ
బాయు పూర్వము నీ సౌఖ్యపదవిఁ గనెడు
తలఁపు బరువయ్యె. కల దొక్క ధర్మ మిందు. ౪౧

తన తలఁపు సెల సంద్రముఁ గోరి పరువెత్త
నెదఁజేర్చుకొన నబ్బు నుదధి యెపుడు
తన మనసునిసి మోమున మబ్బు లేకుండ
పిలువ, “నో” యనును వెన్నె లది యెపుడు
తన చెల్మిమొగ్గ విచ్చిన యందమున నిల్వఁ
దొలిపొద్దు లేచు గాగి లిడ నెపుడు
తన జాడతీవె మోవిని జూపి తల వాల్చ
“బిగి చాలు” నని వంగు విటపి యెపుడు
చెలిమిముడి వైచుకొనుటకు జీవి కపుడె
తగిన సమయము. పరుల బాధ్యతలు తగవు.
కలఁగి వెతఁగొని వెడలిన తలఁపు లివ్వె
తల్లి ! నీ సౌఖ్యధుని కడ్డుతగుల నేను.” ౪౨

అని తన తండ్రి పల్కు విని
యామెయి లేచి ప్రభాత మిత్రుం డో
డ్కాని మరలన్ బిత్రన్ గదిసె;
కూర్చొని రందఱు; వృద్ధుం డంత "నో
వినయధురీణ !" యంచుం బెద
విన్ గదలించెనో లేదో; "తండ్రి ! నే
ననిన బుధుండు కాదె" యన,
నాశిషముల్ వచియించె వృద్ధుండున్. ४३

దోయిలి మోడ్పుపై నుదురు
తూలుట మానిపి వత్సలుండు కెం
జాయల కేలు సాచి-కను
సైగలం జెప్పిన నాతియానపై-
"నో యమరప్రభావ ! కన
నోపుదె" యంచుం బటంబు నిచ్చె. కన్
మూయక జూచు రిర్వురును
మోమున వృద్ధుండు తాల్చె మాపుల్. ४४

తొడిమను విడి నేలఁ బడనున్న పూ వర
విచ్చు క్రొన్ననబెళ్కు విసరినట్లు
చొరరాక తలఁచినచో గుండె లడలించు
నడవి పూదోటగాఁ బొడమినట్లు
సగమైన దివ్వె పల్చగ నారి పోఁబోయి
గుప్పున వెల్గు నెక్కొల్పి నట్లు
అమవసముందు చంద్రముని సన్నని రేక
నిండు జాబిలిగ పూర్ణించినట్లు
పరిణతవయస్సులో వాడి వడలు మొగము
ఎలరు ప్రాయంపు వేడి పొంగుల ధ్వనించె
జారిపోయిన తన జాడ లేరికొనెనో!
వింతతలఁపుల మున్గి త్రుళ్లింత లిడునొ! ౪౫

అపుడనిమె వృద్ధుఁ "ఓ మఘరాధ్వచరుఁడ!
పరిపరివిధాల తలఁపుపావురము లెన్నొ
లేచినవి పల్లటీలకు. లేదు నా శి
థిల హృదయవీథి నెగురఁగా వలయు వసతి. ౪౬

భావవిహంగముల్ వగవు
పా లగు టేల ? వచింపు, మెవ్వ రే
తావున నుండి యీాయ నిది
తాల్చితి నీ కరమందు" నన్న, "నా
ర్యా! విదితం బొనర్తు, భవ
దాలయముః ద్రుటి వీడి వత్తు వే
మా వెనువెంట" నః దరుణు
మాటకు సమ్మతిఁ దెల్ప, మువ్వురుః ౪౭

కదలి వనవాటిలోఁ బర్ణ సదనమునకుఁ
జేరి, వృద్ధకుఁ బరిచర్య సేయు శీల
వతి సుశీలను జూచి, రవ్వలఁ బ్రిభాత
"కుశలమే!"యన్న మొగమొక్క దిశకుఁద్రిప్పె. ౪౮

పెడమో ముంచు సుశీలభావము లత్రి
ప్తిం గూర్పఁగా వత్సలుం
డకుగుల్ రివ్వున సాగనిచ్చి, శయనం
బం దూర్పులే లేని యా

బడుగుం జూచి "నమో஽స్తు మాత! త్రుటి యా
పన్ లేవె జీవాణువున్?
కడకున్ బాడిన నీ తపస్సునకుఁ గా
న్కల్ గంటిసేళుల్ గటా!" ౪౯

అన విని తండ్రి బిడ్డలు శ
యానముఁ జేరిరి. వత్సలుండు వృ
ద్ధను గని "తల్లి! నీ పరమ
దైవ మిదే"యని చూపె వృద్ధ; నా
తని గనులారఁ గాంచి భుజ
దండము లించుక యెత్తి వాల్చె, బా
ధను భరియింపలేదా! కను
దమ్ముల మోడిచె వృద్ధ : మోడ్పుతో ౫౦

వెడలిన బాష్పముల్ దివిజ
వీధికి రమ్మను పిల్పు లేమొ! వృ
ద్ధుఁడు వగ పాపి "వత్సల! పృ
థు ప్రణయజ్ఞ!, ప్రభాత! తల్లి! యీ

జడుఁడు సజీవుఁడై మనఁగఁ
జాలఁడు. చేతుల హత్యఁ జేసి యే
డ్చెడు కడు పాపుఁడన్. వసుధ
'ఛీ' యనె" నంచును వాలెలె వృద్ధపై. ౫౧

* * * * *

* *

అది శరత్స్వచ్ఛపూర్ణిమావరవసాన
వేళ; పశ్చిమాబ్ధిగంగనావేణి వెనుక
జారుచున్నాడు రవి తన తేరుతోడ,
కెంపు నెమ్మోముతో నూర్పు లంపు వసుధ. ౫౨

వెన్నెల చందురుండు నిసి
వేడి భరింపని వారు మువ్వు రు
త్పన్నవిషాదచిహ్నముల
వాడి నిలంబడి తెల్లమోములన్

తిన్నగ దూర్పు దిక్కునన్, బ్ర
తీచిని భౌతికమూర్తిఁ గోలుపో
నున్న రవిఁ దినాంగన న
నూనసమీక్షలఁ గాంతు రమ్యోదర్కన్. ౫౩

అప్పు డొక చితి వేయి జిహ్వాలను సాచె,
హవ్య మగుచుండె రెండు దేహములు కలసి,
కొంచె మెడముగ నిల్చి ముగ్గురు కవోష్ణ
బాష్పతర్పణముల్ జార్చి వగచి వగచి, ౫౪

పర్ణగృహ దేహళీసీమఁ బడసి నపుడు
దోయిలించి పరిభాత బంధురహృదాస్థ
పొంగ, వత్సలుతోఁ బల్కఁబోయి, చెంతఁ
గల సుశీలను జూచి శోకమున ననియె. ౫౫

" దివ్యసౌభాగ్య మొక కుమార్తెకు నొసంగి
దివిఁ జనిన తండ్రితోఁ బోవు తెల్వి లేదు.
మధురహృదయులు మీ చెల్మి మాన లేను.
తా వొసంగుదు రే ప్రేమదాత లగుచు? " ౫౬

వత్సలుడ

అని సుశీలపయింబడి యశ్రు లొల్కఁ
బొగుల, చెలి గ్రుచ్చుకౌగిలిఁ బొదిగి పలికె
"నా యనుఁగు ప్రాణమా! నిన్ను నవయఁజేసి
ఇహమునం దేను ద్రోహ మింకెంత గుడుతు" ౫౭

ఇట్లు లన్యోన్యహృదయసూ తేంగితముల
నల్లి పెనవైచి చూప, సందర్శితమైన
వత్సలుని స్నేహధుని రెండు పాయ లగుచు
దీవి మొల్పింపఁ జెలిమి సంధింపఁ దలఁచి ౫౮

అతఁడు భుజవల్లు లెత్తి సంభృతవిశుద్ధ
నూత్నమర్యాదతో వారి నొగులు వాపి,
ఇరు కెలంకుల నిరువురు బరఁగ నుడివె
క్రొత్త తలపోతలోఁ గోలుకొనునో జగతి! ౫౯

" మువురము జన్మ మందిన బ్ర
పూతముహూర్తము లెట్టివో! మనో
భవములినాస్థలన్ నులిపి
వైచి సహోదరభావబంధనం

భవమగు శుద్ధితో వెడలు
బాటకు స్రష్టలమై, జగంబు కేల్
గవ జతఁజేసి మ్రొక్కులిడఁ
గైకొనుచున్, జిరునవ్వుపూలతో ౬౦

తిరుగుజవాబు లిచ్చి, జగ
తిన్ బసిపిల్లల పాలబుగ్గలన్
దొరలు తళత్తళల్ మెరసి
తూగు నమాయికమూర్తులన్ బర
స్వరము వెలుంగఁ జేసికొని,
సౌఖ్యరమానిలయంబునన్ సహో
దరి! యని నేను బిల్వ, దరిఁ
దారుచు 'సోదరుఁడా!' యటందు రే!" ౬౧


వత్సలుడ

సా హి తీ మే ఖ ల

౪

వనవాటి





స్వర్గస్థ మార్కండేయ శర్మ.

“ ఏడ నుండియు నా తమ్ము
డిర్వ దేండ్లు
నా బహిఃప్రాణ మయ్యె;
ఈ నా డతండు
లే డిహమ్మున, వెడలె ని
లింపపురికి:
వాని స్మృతిచిహ్నముల
వనవాటి యొకటి. ”

నాటి నిశీధి

ఈ దోషాతన మెంతభీకరమొ ! నా
కే యిట్టులా, లేక నా
నా దేహివ్రజ మీ దురంతభయసం
తాపాబ్ధిలో జారి పో
రా ! దగ్ధంబగుచున్న దే ? ఇదియె మ
ర్వ్యారోజ్జ్వలద్వహ్నియై
కాదన్నన్ కబళించు నే నిఖిలలో
కద్రోణి నొక్కుమ్మడిన్ ?

ఇది నా యందుననే విషోరగము ? ఇం
తేసిన్ పరప్రాణిహో
నిదమైనట్టులు లేదు; సర్వజగతీ
నిద్రాసుఖాభుక్తి కా

స్పదమై సవ్వడిలేక నన్ను గని జి
హ్వల్ సాచు; నీ యంధకా
రదిశల్ సాయము గావు, వీనిమెడ మ
ర్మం బేమి దాగున్నదో !

నా కాలోచనఁజెప్ప చుక్క ఒకలై
నన్ కానరా దేల ? నీ
లాకాశంబున కాటుకల్ బులిమిరే ?
హైన్యంబు కట్టా ! ధరి
త్రీకళ్యాణియు బందెమైనది, అనా
దీయమ్ము లీ పంచభూ
తాకారమ్ములు ఒక్కటే నలుపు పా
లైపోవు టే హేతువో !

ఏ సుఖసుప్తి నాకు లభి
యించదొ, దానికి వేచివేచి వి
శ్వాసము కొల్లఁబుచ్చితి; వి
భావరిలో విలయమ్మె సొమ్ము. 'నా

కై నగ మిత్తునా' అనెడి
ఆర్తవచస్సులు తోచు నేడ ? ని
శ్వాస కవోష్ణ వాయువులు
బర్వ నిటే యిటు వత్తు రెవ్వరే ?

కానే కాదు, పరప్రజాభణితమే
కాదే; దురంతవ్యథా
తూణీర మ్మొక టుండి, దాని విడి నా
తో పోరుకై వచ్చి, నా
లోనన్ నాటిన అంబకమ్ముల క్రుధా
లూనమ్ము నా డెందమే
నానారూపములై బహుస్వనములై
నమ్మించునే నన్నిటుల్ !

నేటి ప్రభాతం

ఇవి నే జూచిన పూర్వదృశ్యములె, ఎ
న్నే శైశవక్రీడలన్
సువిరాలాననహాసభాసురుఁడనై
శోభిల్లలేదే, ఇటన్
చవి లేదిప్పుడు. లేదు మానె, విలయ
జ్యాముక్తనారాచఘో
రవిరావమ్ములుఁగాఁ బ్రతిధ్వనులు క
ర్ణద్వంద్వమం దార్చునే!

ఇట నేదేని విపత్తు పైఁబడి, నట
ద్ధేతి ప్రణాదమ్ము చే
యుటచే, లోకము కాకిమూఁకవలె కు
య్యోయంచు శోకించుచు

న్నటు లూహించుట తప్పు; పాప మది ప్రా
జ్యస్వచ్ఛసౌఖ్యమ్ములో
నటిమై చేతులు త్రిప్పు, బాడును; మహా
నందమ్మె చూపట్టెడిన్.

ప్రకృతి రచించినట్టిది, గు
ఘాలున గుండెలు డిల్లఁజేయు, నే
వికృతపు రూపమేని కను
పింపక, యీ మధురప్రభాతకా
తుకపరిణామదీధితుల
తోఁ జెయి గల్పెడి బుద్ధి బోక, భీ
తికి మది తావలమ్మయి వి
దీర్ణమగున్ తను దానె ఏలొకో ?

ఏ ముంచెత్తు తుపాను జాడలకొ ము౦
దే బుద్ధి శంకించి, 'ఔ
రా! మా కొద్దని పోరుపెట్టినను పో
వా' యన్న నిర్వేదమం

దేమో దింపుడుకళ్లతో వెతకునే!
ఇస్సీ! భవిష్యద్వినా
శామోఘప్రళయాగ్నివిచ్ఛిఖల జి
జ్ఞానే ప్రజల్ వీడిరా?

నా జీవాంకుర మోఁడు పోవిడిచి, ధ
న్యంబగుదుశా ఈ సమ
స్తాజాండ; మ్మిది చీకుచింతలకు సుం
తట్టా లాంగదా; దీని పై
పై జీరాటలుగాక లోగొఁటవు లే
ఫక్కీర్ మధుస్యంది అం
భోజమ్మట్టి యెడందఁ జిట్టెముగ మా
ర్పుం జేయునో చూతురే!

అనుభూతి

నోరులేని పూవుల, సెలయేరులన్, వి
శుద్ధతారకల, హిమకరసూర్యధవళ
నీరదమ్ముల, మృగముల, నీడజముల
గనుచు నా ఆప్తబంధులుగాఁ దలంతు.

కాని, మానుష్యకముఁ జూచితేని నాకు
చెడ్డ భయమౌను, మాటాడ సిగ్గుపడెద,
ఒక్కొక యెడద ఒక్కొక్క ఉరగ మేమొ ?
కాటువేయునో అని తొలంగఁగఁ దలంతు.

ఆకొనినయప్పుడే యాకు లలములో తిని,
తేటనీ రేడనో దూప దీఱఁ ద్రావి,
చిటుకుచిటుకున లేడి పచ్చికబయళ్ల
భయపడుచునే పరుగిడు; నోర్వడు నరుండు.

(౧౧౫)

పుడమి విడి గాలిలో దేలి పోవుచుండు
కలరవపరమ్ము నా పక్షికులము నేని
నిండు కనులను గని ఓర్చి యుండ లేడు,
చూపుతోడనె పంపును తూపు లతఁడు.

ఇంత యేల నరుని నరుం డేడిపించు
బాకులన్ గ్రుచ్చి గుండెలోఁ; బ్రాణ మెడక
తన్నుకొనుచుండు నాతఁ, డీతండు తనదు
బలిమి కుప్పొంగు నగు నది వాని క్రీడ.

కలయఁ జూచితినా, పర్జాకలితజగతి
నొక్కటన్-గడగడలాడు నొడలు నాకు,
కనఁబడెడి గాయములు కొన్ని, కానబడక
నెత్తురు సెల యేళ్లు చిమ్ముచుండెడివి కొన్ని.

పరిమళము లేను తా వని భ్రమయరాదు;
మాధురులఁ జిమ్ము గళ మని మరగరాదు;
తేటనీ రున్న కొల నని దిగుట తగదు!
పూవు కాదు కోకిల కాదు రేవు కాదు.



కాలుఁ గదపిన పైఁబడు కాలకూట
శీకరమ్ములు. బుస్సనెడి నాశీవిషంపు
ఉలివు వినవచ్చు. కనబడ దురగ మెదియు,
నరకపుటు హర్మ్యవల్మీకాంతరములందు.

నరుఁ డెఱుంగని ఏ కొండచరియలందొ
సెలలు జలుకు స్వచ్ఛస్వాదుశీకరములు
తరువు లొసగు కమ్మనిపండ్లు తనివిదీర
దొరకు చోట వసింప సంతోషపడెద.

రేల నిదురింప శయ్యపై వ్రాలు వేళ
కమ్మని కలలఁ గాంచ నే గాంక్షసేతు.
కాని, అది యేమొ! ప్రళయభీకరములైన
స్వప్నములు వచ్చి గుండెలు పగిలిపోవు.



కాలు కదపిన పైఁబడు కాలకూట
శీకరములు. బుస్సనెడి నాశీవిషంపు
ఉలివు వినవచ్చు. కనబడ దురగ మెదియు,
నరఘణుల హర్మ్యవల్మికాంతరములందు.

నరుఁ డెరుంగని ఏ కొండచరియలందొ
సెలలు జిలుకు స్వచ్ఛస్వాదుశీకరములు
తరువు లొసగు కమ్మనిపండ్లు తనివిఁదీర
దొరకు చోట వసింప సంతోషపడెద.

రేల నిదురింప శయ్యపై వ్రాలువేళ
కమ్మని కలలఁ గాంచ నే గాంక్షసేతు.
కాని, అది యేమొ! ప్రళయభీకరములైన
స్వప్నములు వచ్చి గుండెలు పగిలిపోవు.

సాధన

మన అనురాగబంధ మతి
మానుష మే నొనరింపఁ గోరి నీ
అనుపమరూప మాత్మతలి
యందున చక్కఁగ దిద్దుకొంటినే
వనిత ! ఇహానుభూతికయి
బర్వెడి వాంఛల నిగ్రహించి, ని
న్ననిశము నాదర్శ గలిగి
నట్టులు భావనసేయు చున్నెడన్

నిలువని మనస్సు నీ కన్నుఁగలువజోడు
ముద్దిడఁగ నాసజేయు సమ్మోహితమ్ము
నై; అపుడు నాకు నాకె ఘోరాహవమ్ము
జరగి, గెలుపొందు నాదు నిశ్చయము తుదకు.

పూచిన జాజిపందిలిని,
పుష్పితమల్లిక నేని, పూవులన్
దోఁచెడు పారిజాతకత
రున్ గనినప్పుడు గాని, వెన్నెలల్
గాచెడి రేలనేని, అబ
లా! పులకల్ మొలకెత్తు-సీసుకే
శాచితవేణికన్ రుచిర
హాసములన్ కను లిచ్చగించునే.

అంతలోననె మెలకువ నందుచుందు,
ఇది విషయవాంఛ తుచ్ఛ మిథ్యాది యటంచు:
కనులు ముకుళించి, లోని మూర్తిని దృశించి,
విమలభావమ్ముతో గనుల్ విప్పుచుందు.

ప్రకృతి

నాయటులె ఎంద లేచట శాంతముగ నిట్టి
నిర్మలనిశీథినీమధ్యనిమిషములను
గడపియుందురొ ప్రాక్తనకాలమందు
దళితహృదయాలలోని వ్యాకులత తొలఁగ

ఇంతటి ప్రసన్నహృదయగా నెన్నఁడేని
ప్రకృతి నీక్షించి తలచలే దకట ! కాని
దీనియందు విశ్వాసమ్ము దీటుకొనదు
ఇదియె యున్ని ప్రాణమ్ముల నదిమివైచె !

కాదు కాదు.

ప్రాణు లెల్లను దీని సంతాన మగును
కనిన బిడ్డల పోషించుకొనుచు తల్లి
-ఓర్వలేని కాలపిశాచి హుంకరించి
కడుపుపంట హరింపఁగా- కనలి కనలి

పొంగివచ్చు దుఃఖమ్ముతోఁ గ్రుంగువేళ,
ఆగనట్టి కన్నీళుల వాగు లెన్నొ?
శాంతపడి కడమబిడ్డల చలువకొరకు
సుప్రసన్నయై వారికి సుఖముఁ గూర్చు.

ఇదీవిషయం.

అంతెగాని, ఈయమ హృదయాంతరమును
విచ్చి చూచినచో- ఎన్ని వేలు శోక
సాగరము, లెన్ని కోట్ల విషాదవహ్ను,
లెన్ని వగపుతుపానులో, ఎరుకపడును.

శరత్ పూర్ణిమ
శైల శిఖరం
ఏకాంతం

అంధ బిక్షుకుడు

పెరిగిపోవు నీ పేరు పెంపుకయి
అనలకీలలం దలరుల జివురుల
ఆహుతించెదో అకరుణహృదయుడ! జనుడా!-
ఆత్మవంచకుడ! నరుడా!

కఱకు బొడలకు గాడ్పుదెబ్బలకు
కందెడి క్రుంగెడి కళిక లెన్నియో
గణనసేయు న వ్వానికి నా మొర లివియే-
వానికి జోహా రిదియే

కనికర మెరుగని గరువపు పుడమిని
చావక చచ్చియు బ్రతుకు టేలనో
మృతి నొసంగవే స్వామి! నిలంబడ నింకన్-
నాథ! క్షణం బొకటేసిన్

 వసనాటి

కంస సంహారానంతరం

కారాగారనివాససంక్షుభితకాం
తావల్లరుల్ స్వాదుగీ
తారావంబుల దెప్పరిల్లినను, బా
ధాబంధనశ్రేణి హా
హారావంబుల వీ్రిలి వ్రాలిన, బితల్
హర్షించి వాత్సల్యవా
క్యారంభంబుల సల్పిరో, నుతులఁ బా
దాబ్జంబులన్ మ్రొక్కిరో !

కావ్యఋషి

నా కిహమే అబద్ధము స
నాతనగాథలు త్రవ్వువేళ: నా
హా! కవిమానులార! భవ
దాశ్రమసీమల చెట్లక్రింద నే
చీకును చింత లేక విర
చించిన మీ కవనమ్ము లూరు మా
ధీవశముఁ గ్రోలుచుఁ భవద
ధీనము నా సకలమ్ము నాటికే.

రసఝురు లెత్తిపోసిన ని
రంతరకావ్యఖనీ! మునీ! భవ
ద్రసనకు భారతీపరిష్కృతి
ధాతువిల దాస్యముఁ గూర్చి సాహితీ

కుసుమవనమ్ములో నలుసు
గూడ నదింపఁగ పాటఁ బాడి తుం
పెసల ఝుళంఝుళారభటి
నృత్య మొనర్చితె పట్టుధట్టితో !

డంబము మాని, పైమెఱుఁగు
టక్కుల నొక్కెడ నొక్కిపెట్టి, చి
త్తంబున హత్తుకొన్న మను
తల్ విడిపోవ జపంబు సేసి, భా
షాంబకు మ్రొక్కి, నీదు కృతి
యందు నొకింతఁ బఠించిరేని గ
ర్వంబు నశింప నేటి కవి
బాలురు సిగ్గిలరే ఋషీశ్వరుఁడా !

ఆంధ్రి

పోయిరి ఆంధ్రభూభృతులు,
పోయిరి వారి సభాంగణంబు లా
స్యాయముగా సుధామధుర
మాటకు కారణులైన సత్కవి
శ్రాయమధువ్రతుల్, చనిరి
క్ష్మాతలిగర్భములోన నిద్దురల్
సేయ నమాత్యవర్యు లవ
లీలఁగఁ దోలిన రాజ్యసారథుల్.

పోయిన దాంధ్రవైభవము.
పోయిన దా మఘురంపుకాల. మై
పోయిన పూర్వసంపదల
పొందిక లెంత స్మరించినన్ నవీ

నాయతిలోన వ్యర్థములై
యాట, నీకఁగా దెలి వొందు మాంధ్ర! ది
వ్యాయతనమ్ముగాఁ దలఁచు
మాంధ్రవసుంధర నర్చనామతిన్.

తెలుఁగుల తేనెబిందువుల
తీయన నాకిన తెల్లనాల్కఁ, లీ
కులుకుపసందు బాసపయి
కూరిమితో పరువెత్తి వచ్చి, ఆ
పలుకఁగరాని యట్టుల నె
బాసటబీసట నేర్చి తృప్తులై
చెలఁగుచునుండ, నీ కిదియె
చేదుగదోయి తెలుంగుబిడ్డఁడా!

. . . .

ప్రణయిని

విందుకై వచ్చి బందుగు లంద అదిగో !
వేచియున్నారు సఖి ! వేగ లేచిరమ్మ.

*   *   *   *

సర్వజనచిత్తసంతోషజనకమైన
సుదిన మీనాఁడు. నా ప్రాణపదపదార్థ
ముండ దచ్చట. సహియింపకుండు రుచిర
భోజనంబేని గరళమై పోవె యసువు
లప్పుడే............
నాథుఁ డరుదెంచి నాకయి నలిగి నలిగి
బాధపడు నేమొ ? అంతటి పాపమునకు
గాళులను జాచు కూళను గాను పొమ్మ.

అద్వైతం

రెక్కకు రెక్కఁ జేర్చి చివు
రించిన ఆ కొనకొమ్మపైన కెం
పెక్కిన ముక్కుజంట నొక
యింపుగ నుంచి కనుల్ మొగిడ్చి పెన్
మక్కువతో తలల్ గలిపి
మాటల నాడునో నిద్రవోవునో-
చక్కగ నున్న దా చిలుక
జంటకు మ్రొక్కఁ దలంపు కల్గెడున్.

యౌవనజ్వాల

ప్రేమమయాధిదేవతలు
పేరున కౌదురుగాని శక్తిలో
లేమికి పుట్టినిండ్లు: లవ
లీలలితాంగి ! తదీయసేవచే
నేమగు, గాలయాపనము
లే యగుఁగాని: క్షణంబు దాట నే
భూముల కెవ్వ రేగుదురొ
పోదము లెమ్ము విహారధీరవై!

ముసరిన నిద్రలో మునిఁగి
పోయిన జీవము లేమి సేయు? నా
దెస కరుదెంతువా, భయము
ద్రెంచి నిసర్గ గవియంగ వత్తునా,

విసము సుమీ జగత్తు నిను
వీడి ! సరాసరి రెక్క లెత్తి ఆ
కసమను రెక్కతోటకు షి
కారుగఁ బోదము నవ్వుటాలతో.

తరగని పాలగడ్డ శశి.
ధారుణితాపము వాప నార్ద్రమై
కరగిన, పాలధారలు జ
గంబున నిండెను. కాగి చల్లనై
కరుడులు గట్టి తేలినవి
కమ్మని మీగడ లాకసంబునం,
దరిగి భుజింతమా వలపు
లారని నవ్వుల తేనె లద్దుచుఁ?

మౌఢ్యము

మేచకమేఘపంక్తుల ని
మీలితలోచనుఁడై తపస్సులో
దాచిన చిత్తవృత్తికి వృ
థా తలమెత్తిన దెత్తినట్టులే
చూచెదు లోకమూర్ఖ గనుల
జూడని యాతఁ డెవండె ? నీవలెఁ
దోచు; ముసుంగుఁ ద్రోసి, కను
దోయిని విప్పి వియత్తుఁ జూడవే!

అతని యెడంద లేతమొల
కారిన తొల్కరిపైరునేల, ఆ
వృతజలదాంశుకస్థలిఁ బరి
వృత్తములైనవి దాని నీడ, లిం

(౧౩-౨) వనవాటి

కలఁ డెటు దాచుకొన్నను ప్ర
యాసమెకా; తడవేల? ప్రేమతో
వెతకు జనమ్ముపై నగవు
వెన్నెలఁ గుమ్మరిలఁగ వ్యలీకమే ?

ఆ మృదుహాసశీతకిర
ణావళిలో నమృతమ్ము లూరి తే
జోమయ మీ సమస్త మగు
చున్నది చూడు- పిపాస తీరి, మి
థ్యామరలోకయాత్రకుఁ ద
యారయి పోయిన కాంతు లెన్నొ ఈ
భూమికి మళ్లి వచ్చినవి;
పుణ్య మ దెవ్వరిదే నిజమ్ముగఁ ?

ఒక కడకంటి చూపునకె
ఒల్కిన పూవుల నేరిమేరి తీ
రక కడుమున్గియున్నది వి
రామ మ దేది ప్రజమ్ము లల్ల ? నీ

సకలము గాంచవే! 'విరిసి
చల్లని చూపులు నిండుకొన్న చో
నకట! జగత్తు కష్టపడు'
నందువా, కా దవు డెల్ల పూవులే.

ఓ యమృతాంశుమండలని
భోల్లసితానన! నీకు నాతఁ డే
యే యెడలందొ తమ్ముఁడని
యే యనిపించును. వాని కింక నీ
సోయగ మబ్బలే, దెడఁద
చుల్కన వీడదు, తాళ లేడు, నీ
పై యనురక్తుఁడై కనెడి
వాఁ డడుగో! ఇఁక నేటి భాగ్యమే?

అరగన్ను

కొంచెము విప్పు రెప్ప లోన
గూరుచు నీ కనుచూపు వెల్లులఁ
మించఁగఁ జూచు, నెట్టు లుప
మించును? నవ్వులపాలుగాడొ యీ
పంచమినాటి చందురుడ
భాగ్యుడు ! వీనిని గేలిసేయ నీ
అంచితపూర్ణదృష్టిని స
మర్పణ సేయవె, అంజలించెదఁ !

కార్తీక
శుద్ధ పంచమి.

రైతుచెలి

పొంగిన చెమ్మటల్ పొరలి
పోవు స్రవంతుల కాటపట్లు రై
తాంగపు కష్టకాయము, ల
ధైర్యము వీడి విధాతపై ఫలో
త్తుంగత కాసఁగొన్న రయి
తుల్ పెడబాటల కాలవాహినీ
భంగములన్ మునింబడిరి.
ప్రక్కన నిల్చి హసింతు రెవ్వరో ?

కాలము మోసపుచ్చి వలఁ
గప్పి బిగించిన, దింక లోన బం
దాలకుఁ జిక్కి ప్రాణములు
తల్లడిలన్ వెలి కేగు యుక్తు లే

మూలను మొల్క లెత్తని వి
మూఢతలో మతిపోయి మృత్యుపా
దాల స్మరింతు రాల్మగలు
తప్పు పరీభవ మన్న కాంక్షతో.

'ఏ ముత్తాతల పెండ్లిబాపతులవో
యీ వేలబాకీల కం
తేమీ లేదె' యటంచు బల్కఁగలవాఁ
డేడీ తెలంగాణము ?
'దేమో మా కిది లేనిపోనిది' యటం
చెవ్వారి కవ్వారలే
మోమోటమ్మున కాత్మ లమ్ముకొని ని
ర్మూలింతురే పల్లెలన్ ?

నమ్మగరాని దేవతలు
నాకిన పుల్లెలు పంటచేలు, పైఁ
జిమ్మఁగఁ జిక్కినట్టి అబి
చేతెడు కూటికి నాసపడ్డ శ్వా

నమ్ముల గర్జలో నలిగి
నల్గి కుమారిలు రైతుబిడ్డళో
కమ్ము లెడారియేడుపులు
గావలెనే ప్రభుతల్ వెలింగియున్ !

రమ్మని పిల్చి మెల్లమెల
రైతుల కుత్తుక లుత్తరించు యం
త్రిమ్ములు పెల్లు రేగిన వి
ధ మ్మిది మాయ యుగమ్ము లౌనుగా;
కిమ్మహి వాని క్రౌర్యత లో
కించుక నాపు ప్రయత్నమే దురూ
హ్యమ్మని చప్పబడ్డ సభ
లార్చెడి తీర్చెడి దేమి చూడగన్ ?

పల్లెల బాగుకై సభలఁ
బల్కుదురో; ప్రతిపత్రికాముఖం
బుల్లసిలంగ వ్యాసముల
నొప్పగఁ జేతురో; అంతెకాని, ఘూ°

పిల్లుచు గంజికై ఋణపు
శృంఖలలన్ నిలువెల్ల నీరుగాఁ
గుళ్లెడి రైతు నాదుకొన
గోరెడి సోదరుఁ డేడి? పుట్టెనే!

ఆకలి

అగుగాక నిత్యరమ్యానందమయజగ
త్తిది దీనితో నా కదేమి ప్రాప్తి
కానేమొ ఇదియె నిత్యైశ్వర్యదోదూయ
మానవసుంధర ఐన నేమి
కానిమ్ము బహువాహినీనిర్మిత శ్యామ
సస్యసమృద్ధ యే జనుల కగునో
ఈ శరచ్చంద్రికాకాశమందానిలో
త్సవరాజి నీ యెద శాంతిఁగొనదు
ప్రకృతిశోభల మధువు లెవ్వానికి హితవో
భావడోలల నెక్క నెవ్వనికి రుచియొ
కాగి ఈ గర్భమున నార్చు పేగులకు ర
వంత గంజియోఁ నేఁ డగు ప్రకృతిశోభ.

శ్రీమతి శారద

నీ వొక కళాజగత్తులో నే నొకంట
రోయక చరించు బాటసారులము. నీవు
నటివి, నేను కవిని: నిరంతరము బంధు
భావ మో చెల్లి ! నా కాడబడుచువమ్మ!

భిన్న భిన్న కళాపథా లెన్నుకొన్న
నిరతవిహారణశీలుర మిరువురమును.
నీవు నటి, నేను కవిని, మన్నించలేని
పాడులోకమ్ముకై కష్టపడుదు మార !

నీవు ధరించు గోపరమ
ణీజనమోహనకృష్ణపాత్రతో
నే విధి తాండవించి స్మరి
యింపఁగఁ జేసితో నాటి లీల, లీ

జీవిత ముండుదాఁకను వి
చిత్రగతిఁ స్ఫురియించుచుండి నా
జీవనకావ్యమాఁదు రస
సిద్ధిఁ గడించెడిగాక! శారదా!

తెలుగు బ్రతుకు

తెలుగు తల్లికి పూజకోరకై
తెలుగు తోటలో పూవు లేరే
తెలుగు పిల్లల కులుకు పాటలు తెలుగులా ?
లే కొరుల కలితీ పలుకులా ?

తెలుగు తమ్ముల కంటికొలకుల
తెలుగు నెత్తురు కారి పారగ
తెలుగుతనమున తుడుచు కరములు తెలుగులా ?
లే కొరుల మాయల తళుకులా ?

తల్లి యొసగెడి పాలు తెలుగే
తండ్రి కరపెడి పలుకు తెలుగే
తరుణి చూపెడి వలపు తెలుగే తెలియరా !
మన బ్రతుకు బ్రతుకే తెలుగురా !

వాటి

ప్రిమియర్ ప్రెస్, శికిందాబాద్.

ప్రణయవాహిని

'......కావ్యమును నేనా మూలాగ్రముగఁ బఠించి తిని. వారి కవితయందు ధారాశుద్ధియు నొక చక్కని పాకమును కలదు. కవితాత్మగల శబ్దము లేరుకొనుటలో వీరు దిట్టలు.' 'ఆకుటోడలు' 'పిఁజలు పింజలై' 'చలువరాకట్టడము' నిగారించుకొమరు 'వలపుపుప్పొడి' 'ముత్తెపుకోవ' 'లేజిపుళ్లపన' యిట్టి మృదువులైన శబ్దములు కావ్యమునం దెల్లడ ముక్కుటముగా గలవు.

గొప్పభావమును పొదుగుటలోకూడ వీరికి మంచి నేర్పు కలదు. 'ఒక్క కీర్తనకె వేయి కళల్ ముడివేయ నేర్పరి' మొదలైన కూర్పులయందు ప్రౌఢి గోచరించుచున్నది.

కథ నవనాగరకతావిషయము. కావ్యముయొక్క ఆద్యంతములు పఠిత నుత్సుకుని చేయునట్లు రచింపబడినది. అట్లు చేయుట శిల్పములో నొకభాగము. ఇందలి చివరి పద్యము వ్యంగ్యభూయిష్ఠముగా నుండి కావ్యపరమార్థమును మనసున కందిచ్చుచున్నది......'

విశ్వనాథ సత్యనారాయణ

మైనాదేవి : మొరా[illegible]కన్య

‘————— గ్రంథము నామూలాగ్రముగాఁ జదివితిని మీ కావ్య మందచందములకు నెలవు. భావగోపనము చేయక సత్యము పలుకు శీలవతి. వ్యర్థపదములు పలుకదు. నడకలోఁ బెడఁగుదనము, పలుకులఁగో తీపి, ముద్దులు మూటకట్టుచున్నది. ఆధునికకవులలో మీ కర్హస్థానము కలదు. మీ కలమిట్టి దివ్యకావ్యముల నెన్నియో వెలువరించి భాషాయోష నలరించుగాక.’

జి. జాషువా

— అభిప్రాయాలు మచ్చుకు —

సా హి తీ మే ఖ

ఇ న గ ల్లు

వయా చీరాల

గుంటూరు జిల్లా

M. S. M. F

శేక

సా హి తీ మే ఖ

కోటయ్య గూ

చండూరు

నల్లగొం



೪

